

జీవించేందుకే మనిషి తినాలి

సమాజ సంక్షేమానికి జీవించాలి

- డాక్టర్ బిఆర్ అంబేద్కర్

REGD NO : APTEL 16144

జన స్వరం

పవర్

అక్షరమే ఆయుధం

www.janaswaram.com



## పాఠకులకు విజ్ఞప్తి

జనస్వరం న్యూస్ తెలుగు దినపత్రిక నందు తక్కువ ఖర్చుతో పుట్టినరోజు శుభాకాంక్షలతో పాటు అన్ని కార్యక్రమాలకు ప్రకటనలకు సంప్రదించండి. మా మెయిల్ ఐడీ :

janaswaramnews@gmail.com

మొబైల్ నెంబర్ : 7013030690



సంపుటి : 4 | సంచిక : 282 | ఎడిటర్ : నరేష్ సాకే | తేది : 26-04-2025 | పేజీలు : 7


# అమరావతిలో మరో అధ్యాయం

- 2న పనుల పునరుద్ధరణ ప్రారంభానికి రండి
- ప్రధాని మోదీకి చంద్రబాబు ఆహ్వానం
- అంగీకరించిన మోదీ.. ఢిల్లీలో గంట చర్చలు
- ప్రపంచ స్థాయి రాజధానికి ప్రధాని సూచనలు
- పచ్చదనానికి అధిక ప్రాధాన్యమివ్వండి
- మియావకీ పద్ధతులు అమలు చేయండి: మోదీ
- కేంద్ర సాయానికి బాబు కృతజ్ఞతలు
- ఎన్టీపీసీ గ్రీన్, ఆర్సెలర్, బీపీసీఎల్ ప్రాజెక్టులు
- మంజూరు చేసినందుకు ధన్యవాదాలు
- ఉగ్ర పోరులో అండగా ఉంటామని హామీ



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 25 (జనస్వరం) :** 'అద్భుతమైన భవిష్యత్ దిశగా రాష్ట్రం జరిపే ప్రయాణంలో అమరావతి చరిత్రాత్మక మైలురాయి అవుతుంది. ఈ ప్రత్యేక ఘట్టాన్ని ప్రారంభించేందుకు, రాష్ట్రాభివృద్ధిలో కొత్త అధ్యాయాన్ని లిఖించడానికి అమరావతికి రావాలని ప్రధాని మోదీని ఆహ్వానించాను. ఆయన అంగీకరించారు' అని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. ప్రపంచ స్థాయి రాజధాని నిర్మాణానికి ఆయన పలు సూచనలు కూడా చేశారని వెల్లడించారు. చంద్రబాబు శుక్రవారం ఢిల్లీలో ప్రధానితో సమావేశమయ్యారు. రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభానికి రావాలని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఇద్దరూ దాదాపు గంటసేపు చర్చలు జరిపారు. రాజధాని నగర నిర్మాణం చేపడుతున్న తీరును, వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చంద్రబాబు ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. పోలవరం ప్రాజెక్టు పురోగతిని, విశాఖ ఉక్కు కర్మాగారం పనితీరును వివరించారు. రాజధాని పనులు ప్రారంభించేందుకు తాను తప్పకుండా వస్తానని చెప్పిన మోదీ.. రాజధానిని వేగవంతంగా నిర్మించేందుకు పలు సూచనలు చేశారు. దేశంలో అనేక మౌలిక సదుపాయాలను తన ప్రభుత్వం ఎంత వేగంగా నిర్మించిందో సీఎంకు తెలియజేశారు. అమరావతిలో పచ్చదనం పెంచేందుకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని.. జపాన్ వన్య శాస్త్రవేత్త అకిరా మియావకీ అనుసరించిన అటవీ మొక్కల పెంపకం పద్ధతులను అమలు చేయాలని సూచించారు. ముఖ్యంగా పట్టణాల్లో స్వయం ఆధారిత సాంద్ర అడవు లను పెంచేందుకు మియావాకీ సహజ అటవీ విధానాలు తోడ్పడతాయని, జీవ వైవిధ్యానికి కూడా ఉపయోగమని పేర్కొన్నారు.

**నిరంతర సాయానికి ధన్యవాదాలు.. :**

ప్రధానిని కలిసి వచ్చాక చంద్రబాబు 'ఎక్స్'లో వివరాలు పంచుకున్నారు. ప్రపంచ స్థాయి రాజధానిని నిర్మించేందుకు మోదీ దూరదృష్టితో కూడిన సూచనలు చేశారని, వాటిని అమలు చేస్తామన్నారు. 'రాష్ట్రానికి కేంద్రం చేస్తున్న నిరంతర సహాయానికి ప్రధానికి కృతజ్ఞతలు తెలిపాను. అలాగే ఎస్సీ వర్గీ కరణకు కేంద్రం ఆమోదం తెలిపినందుకు.. ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ, ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ ప్లాంటుకు మద్దతిచ్చినందుకు.. బీపీసీఎల్ రిఫైనరీ మంజూరు చేసినందుకు, ఇందులో ఆరాంకో భాగస్వామ్యాన్ని ఖరారు చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశాను. ఈసారి రాష్ట్ర పర్యటనలో శ్రీశైలాన్ని కూడా సందర్శించాలని కోరాను' అని వివరించారు. ఏపీ పర్యటన సందర్భంగా ప్రధాని ప్రకటించాల్సిన అభివృద్ధి పథకాల గురించి కూడా వారి మధ్య చర్చ జరిగినట్లు తెలిసింది.

**ఉగ్రవాదులకు గట్టిగా జవాబివ్వాలి: బాబు**

పహల్గామ్‌లో జరిగిన దారుణమైన ఉగ్రదాడి తమకు తీవ్ర ఆందోళన కలిగించిందని, ఉగ్రవాదులకు గట్టి సమాధానమిచ్చి తీరాలని చంద్రబాబు ప్రధానితో అన్నారు. ఉగ్రవాదంపై పోరులో రాష్ట్ర ప్రజలు, ప్రభుత్వం కేంద్రానికి అండగా నిలుస్తారని.. ఉగ్రవాదులకు గుణపాఠం చెప్పేందుకు తీసుకునే ఏ నిర్ణయానికైనా తమ పూర్తి మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు.

# శాంతిభద్రతల్లో రాజీపడం

- తప్పుచేస్తే ఏ పార్టీ వారైనా ఉపేక్షించేది లేదు
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హెచ్చరిక
- పిఠాపురం నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు
- పది నెలల్లో 100 కోట్లతో పనులు చేపట్టామని వెల్లడి






**కాకినాడ, ఏప్రిల్ 25 (జనస్వరం) :** శాంతిభద్రతలను కాపాడే విషయంలో కూటమి ప్రభుత్వం ఎక్కడా రాజీపడబోదని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ స్పష్టం చేశారు. తప్పుచేస్తే ఏ పార్టీ వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో పవన్ శుక్రవారం సుడిగాలి పర్యటన చేశారు. తొలుత యు.కొత్తపల్లి మండలానికి చేరుకుని టీటీడీ కల్యాణ మండపం నిర్మాణానికి, అక్కడినుంచే గొల్లప్రోలు, చేబ్రోలు సీతారామస్వామి దేవస్థానాల్లో ప్రాకారమండపం,కాలక్షేప మండపం, రథశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం పిఠాపురం 30 పడకల ప్రభుత్వాస్పత్రిని 100 పడకలకు అప్‌గ్రేడ్ చేస్తూ చేపట్టనున్న ఆస్పత్రి భవన నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. పూజా ప్రదేశంలో ఇటుకలపై సిమెంట్ వేసి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అనంతరం పవన్ మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు పిఠాపురం నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులు చేస్తున్నట్లు వివరించారు. గత పది నెలల్లో నియోజకవర్గంలో రూ.100 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశామని తెలిపారు. పిఠాపురం ఆర్వోబీ నిర్మాణానికి త్వరలోనే టెండర్ల ప్రక్రియ మొదలవుతుందని ప్రకటించారు. గొల్లప్రోలు సీతారామస్వామి దేవస్థానంలో రూ.1.32 కోట్లతో ప్రాకార మండపం నిర్మిస్తున్నామని వివరించారు. పిఠాపురం నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎంపీ, వర్మ, జనసేన నేతలంతా కలిసి పనిచేస్తామని చెప్పారు. అంతకుముందు 8.64 కోట్లతో ఉచిత దర్జీ శిక్షణ పథకాన్ని ప్రారంభించారు.

**వర్మ, ఎస్పీ మధ్య వాగ్వాదం :**

పవన్ కల్యాణ్ పర్యటన సందర్భంగా టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వర్మ, ఎస్పీ బిందుమాధవ్‌కు మధ్య స్వల్ప వాగ్వివాదం జరిగింది. పర్యటన సందర్భంగా పవన్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ వద్దకు రానుండగా.. అప్పటికే అక్కడ ఉన్న వర్మతోపాటు టీడీపీ నేతలను అక్కడి నుంచి దూరంగా వెళ్లాలని ఎస్పీ సూచించారు. దీంతో వర్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. పొమ్మంటే వెళ్లిపోతామని హెచ్చరించారు. దీంతో ఎస్పీ ఆయనను సముదాయించారు.

## జీవితం - వి"చిత్రం"




## ఈ రోజు పంచాంగం వేళలు

తేదీ : 26 ఏప్రిల్ 2025,

తిథి : శుద్ధ చతుర్ధశి (27తా తె.04:52వ.కు),

నక్షత్రం : ఉ/భాద్ర (ఉ.06:28వ.కు), రేవతి (27తా తె.03:40వ.కు)

బ్రహ్మ ముహూర్తం : తె.04:20ల తె.05:09

రాహుకాలం : ఉ.09:05ల ఉ.10:40,

యమగండం : మ.01:48ల మ.03:23,

వర్జ్యకాలం : సా.05:07ల సా.05:11,

## ఈ రోజు నమాజ్ వేళలు

తేదీ : 26 ఏప్రిల్ 2025,

ఫజర్ : తెల్లవారుజామున గం. 04:45

సూర్యోదయం : ఉదయం గం. 05:59

జొహర్ : మధ్యాహ్నం గం. 12:18

అసర్ : సాయంత్రం గం. 03:26

మఘ్రిబ్ : సాయంత్రం గం. 06:36

ఇష : రాత్రి గం. 07:50





జన స్వరం

## విలేకరులు కావలెను

"జనస్వరం" ఈ-దినపత్రిక (వెబ్ పత్రిక) నందు పని చేయుటకు

రెండు తెలుగు రాష్ట్రాల్లో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి విలేకరులు కావలెను..

అసక్తి ఉన్న వారు సంప్రదించండి..

సాయి కల్యాణ్


ఫోన్ నెం : 7013030690

మేనేజింగ్ డైరెక్టర్, జనస్వరం మీడియా

## ఉపాధ్యాయ నియామకాలు..

# ఎన్టీఆర్, చంద్రబాబుల హయాంలోనే..

**- 1.80 లక్షల టీచర్ల ఉద్యోగాలు భర్తీ..**
**- ఇప్పటివరకు 16 డీఎస్సీలు..**
**- ప్రస్తుత డీఎస్సీలో 16,347 పోస్టులు**
**- వైసీపీ ప్రభుత్వంలో ఒక్క డీఎస్సీ లేదు**
**- రాజకీయ ప్రమేయం లేకుండా మేరిట్ ఆధారంగానే నియామకాలు**
**- ఉపాధ్యాయ నియామకాలు డీఎస్సీపై ప్రత్యేక కథనం**




రాష్ట్రవ్యాప్తంగా బీఈడీ, టీటీసీ నిరుద్యోగులు ఎదురుచూస్తున్న 16,347 టీచర్ పోస్టులు భర్తీ చేయడం కోసం మెగా డిఎస్సీ షెడ్యూల్ విడుదల అయ్యింది. ప్రభుత్వం నోటిఫికేషన్ కూడా జారీ చేసింది. బీఈడీ టీచర్ ట్రైనింగ్ సర్టిఫికెట్ చేసిన నిరుద్యోగులు ఉద్యోగుల కోసం కష్టపడి శిక్షణా తరగతులు కూడా తీసుకున్న వారిలో ఆనందంతో ఎప్పుడెప్పుడు పరీక్షలు జరుగుతాయా ఎప్పుడు ఎప్పుడు ఫలితాలు వస్తాయా ఎప్పుడెప్పుడు ఉద్యోగంలో చేరాలన్న ఉత్సాహము నిరుద్యోగుల్లో కనపడటం విశేషం.

**40 ఏళ్లుగా డీఎస్సీ ఎన్టీఆర్ హయాం నుంచి :**
ఉపాధ్యాయ ఉద్యోగాల నియామకాలపై డీఎస్సీతో టీచర్ల భర్తీని డిస్టిక్ సెలక్షన్ కమిటీ ద్వారా 40 సంవత్సరాలుగా పారదర్శకంగా నిర్వహిస్తున్నారు. గతంలో నందమూరి తారకరామారావు ముఖ్యమంత్రి కాక మునుపు ఉపాధ్యాయ నియామక ప్రక్రియ మొత్తం రాజకీయ ప్రేరేపితం అయి బంధువులకు పైసలకు ఉపాధ్యాయ పోస్టు ఇచ్చిన రోజులు గతంలో ఉన్నాయి. ఆనాటి రోజుల్లో జిల్లా పరిషత్ చైర్మన్‌కి విస్తృత అధికారాలు ఉండేవి. వారి అనుగ్రహం ఉంటేనే ఉద్యోగం దక్కేదనే అభిప్రాయం వేలాది మందిలో ఉండేది. దానితో డబ్బు రికమండేషన్ చాలా విస్తృతంగా పని చేసేవి. బదిలీలు కూడా పారదర్శకంగా ఉండేవి కాదు. పైరవీలతోను పార్టీల రికమండేషన్‌తోనూ బదిలీలు జరిగేవి. ఇటువంటి వ్యవస్థను చూసిన ఎన్టీఆర్ భవిష్యత్తు తరాన్ని తీర్చిదిద్దే ఉపాధ్యాయ నియామక ప్రక్రియ రాజకీయ జోక్యానికి దూరంగా కేవలం అంటే కేవలం సామర్థ్యం మెరిట్ ప్రాతిపదికగా పారదర్శకంగా జరగాలని, నూతన విధానమైన డిస్టిక్ సెలక్షన్ కమిటీ డీఎస్సీ ద్వారా ఎంపిక విధానాన్ని అందుబాటులోకి తీసుకు వచ్చారు. ఈ డీఎస్సీ వ్యవస్థ అందుబాటులోకి వచ్చిన ఇన్ని నాలుగు దశాబ్దాల కాలంలో ఎటువంటి పైరవీలకు ఆస్కారం లేకుండా ఉపాధ్యాయ ఎంపిక నియామక ప్రక్రియ మొత్తం విజయవంతంగా కొనసాగుతూ అర్హులైన వారికి ఉద్యోగాలు లభించడం నిరుద్యోగుల్లో ఆనందం వెలిబుచ్చుతున్నారు.

**ఇప్పటివరకు 16 డీఎస్సీలు :**
గత నాలుగు దశాబ్దాల కాలంలో డీఎస్సీల నిర్వహణ పారదర్శకంగా నిర్వహించారు. చరిత్రలో నాడు ఎన్టీఆర్ నుంచి నేడు చంద్రబాబు నాయకత్వంలో ఉన్న కూటమి ప్రభుత్వం విడుదల చేస్తున్న నోటిఫికేషన్ వరకు మొత్తం 16 డిఎస్సీ నోటిఫికేషన్లు విడుదల కావడం విశేషం. ఎన్టీఆర్ సీఎంగా ఉన్న సమయంలో 3 సార్లు డీఎస్సీలు అమలు జరిగాయి. వైఎస్ రాజశేఖర్ రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో 2 సార్లు డీఎస్సీలు నిర్వహించారు. అనంతరం ముఖ్యమంత్రిగా ఉన్న కిరణ్ కుమార్ రెడ్డి హయంలో ఒకే ఒక్కసారి డీఎస్సీని నిర్వహించారు.

**జగన్ రెడ్డి హయాంలో డీఎస్సీలే లేవు :**
ఇక గత ఐదు సంవత్సరాలు సీఎంగా ఉన్న జగన్ రెడ్డి హయాం గురించి ప్రత్యేకంగా ప్రస్తావించి తీరాలి. 2019 ఎన్నికలకు ముందు తన పాదయాత్ర సందర్భంగా అలాగే తన ఎన్నికల ప్రచార సందర్భంగా జగన్ రెడ్డి నాటి పాలకుడు చంద్రబాబు ఈ టెన్యూర్‌లో కేవలం 19 వేల ఉపాధ్యాయ నియామకాలు మాత్రమే చేశారు. ఇంకా 20 వేలకి పైగా ఖాళీలు ఉన్నాయని చంద్రబాబు నిరుద్యోగ యువతను మోసం చేశారని పాదయాత్రలో ఊకదంపుడు ఉపన్యాసం ఇచ్చారు. తనకు ఒక్క ఛాన్స్‌తో అధికారం కట్టబెడితే తాను పదవిలోకి వచ్చిన వెంటనే ఒక మెగా డీఎస్సీ నిర్వహణ చేసి మొత్తం ఖాళీలు అన్ని భర్తీ చేస్తానని చాలా విస్తృతంగా ప్రచారం చేసుకున్నారు. ఆ మాట నమ్మిన నిరుద్యోగ యువత కూడా అతనికే ఓటు వేసి అతనికి అధికారం దక్కడానికి తోడ్పడ్డారు. కానీ ఐదు సంవత్సరాలలో ఒక సారి ఆయనకు అధికారం దక్కిన తర్వాత మెగా డిఎస్సీ వాగ్దానాన్ని దగా డీఎస్సీ వాగ్దానంగా మార్చి సాగదీసి సాగదీసి 2024 ఎన్నికలకు ముందు అదీ కేవలం 6వేల పోస్టులు భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదల చేశారు. తీరా ఎన్నికల కోడ్ నేపథ్యంలో షెడ్యూల్ అమలు సాధ్యం కాక ఆ నోటిఫికేషన్ కూడా రద్దు అవటం నిరుద్యోగుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. అంటే 5 సంవత్సరాలు పూర్తి కాలం పరిపాలించి ఒక్క డీఎస్సీ కూడా అమలు చేయని ఏకైక సీఎంగా జగన్ రెడ్డి చరిత్రలో నిలిచి పోయారు.

**ఇక ఇప్పుడు చంద్రబాబు డీఎస్సీల గురించి :**
చంద్రబాబు 1995లో తాను సీఎంగా పదవీ బాధ్యతలు చేపట్టిన నాటి నుండి విద్యా వ్యవస్థకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ప్రతి కిలోమీటర్‌కి ఒక ప్రాథమిక పాఠశాలను ప్రతి 5 కిలోమీటర్లకి ఒక హైస్కూల్‌ను ప్రతి మండలానికి ఒక జూనియర్ కాలేజీ ఉండాలని లక్ష్యంగా పెట్టుకుని, దానికి అనుగుణంగా స్కూళ్లు ఏర్పాటు చేశారు. అందుకు అనుగుణంగా చేయడమే కాకుండా నేటి డీఎస్సీ నోటిఫికేషన్‌తో పాటు మొత్తంగా 9 సార్లు డీఎస్సీ ద్వారా నియామక ప్రక్రియ కొనసాగించి మొత్తంగా ఎన్టీఆర్, చంద్రబాబుల హయంలో కలుపుకుని ఇంతకు ముందే 1.80 లక్షల మంది ఉపాధ్యాయులను అత్యంత పారదర్శకంగా కేవలం మెరిట్ ప్రాతిపదికగా ఎంపిక చేయటం చరిత్రలో నిలిచిపోయింది. నేటి నోటిఫికేషన్‌తో ఇంకో

## ఎడిటోరియల్

16,347 నియామకాలు చేపట్టేందుకు నోటిఫికేషన్ విడుదల చేశారు. వీటితోపాటు అదనంగా ఇంకో 2600 ప్రత్యేక టీచర్ పోస్టులు కూడా త్వరలో భర్తీ చేయనున్నారంటే దాదాపుగా ఇప్పటివరకు 2 లక్షల ఉపాధ్యాయ నియామకాలు ఎన్టీఆర్ చంద్రబాబుల చేతుల మీదుగా జరగటం విశేషం.

**బదిలీలు కూడా పారదర్శకమే :**
రాష్ట్రంలో ఉపాధ్యాయ బదిలీలు కూడా పొలిటికల్ ఇన్వాల్మెంట్‌కి ఆస్కారం లేకుండా పూర్తి పారదర్శకంగా కౌన్సిలింగ్ ద్వారా చేసే ప్రక్రియ కూడా అందుబాటులోకి తీసుకువచ్చింది చంద్రబాబు. 20 మార్కులకు ఇంటర్వ్యూ ఉన్నప్పుడు కూడా అవకతవకలు జరిగినట్లు గ్రహించి డీఎస్సీలో ఇంటర్వ్యూ కూడా తీసేసి నూరు శాతం రాత పరీక్ష ద్వారా మెరిట్ జాబితా ఆధారంగా పక్క మెరిట్ అభ్యర్థుల ద్వారా ఉపాధ్యాయులను భర్తీ చేసే ప్రక్రియ అమల్లోకి తెచ్చిన ఘనత కూడా చంద్రబాబుకే దక్కుతుంది. ఎన్టీఆర్, చంద్రబాబుల ద్వారా జరిగిన మేలు వేరే ఏ పాలకుడు హయంలో కూడా జరగలేదనేది వాస్తవంగా రాష్ట్రంలోని ఉపాధ్యాయులు గుర్తించారు. గత వైసీపీ పాలనలో ఐదు సంవత్సరాల కాలంలో ఉపాధ్యాయులకు రావలసిన బకాయిలు ఏమాత్రం విడుదల చేయకపోవడం విశేషం. బ్రాందీ షాపుల ముందు ఉపాధ్యాయులను నిలబెట్టడం కూడా వైసీపీ ఓటమికి ఒక కారణం. ఉపాధ్యాయులపై కేసులు పెట్టడం మరొక కారణం. ఈ ఉమ్మడి కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉపాధ్యాయులపై వచ్చిన కేసులన్నీ తీసివేస్తున్నామని విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఇప్పటికే ప్రకటించటం విశేషం.

**ఉర్దూ భాషపై ప్రత్యేక అభిమానం :**
రాష్ట్రంలో ఉర్దూ భాష అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికను అమలు చేస్తూ హైదరాబాద్‌లో మౌలానా ఆజాద్ సెంట్రల్ ఉర్దూ యూనివర్సిటీ, కర్నూల్ లో డా. అబ్దుల్ హఖ్ ఉర్దూ యూనివర్సిటీ ఏర్పాటు, రాష్ట్రంలో ఉర్దూ భాషను రెండవ అధికార భాషగా అమల్లోకి తెచ్చిన ఘనత చంద్రబాబుదే.



**ఎస్. జయప్రకాశ్**
**సీనియర్ జర్నలిస్ట్**
**నంద్యాల**

---

## లౌకికవాదుల సొల్లుమాటలకు చెక్ పెట్టేయాల్సిన

# టైం వచ్చేసింది



లౌకికవాదం పేరుతో సూడో సెక్యూలర్ భావజాలాన్ని వండి వార్చే పార్టీలు.. కుహనా మేధావులు తరచూ వల్లె వేసే కొన్ని పడికట్టు మాటలు ఈ రోజున దేశంలో ప్రజల మధ్య పొరపొచ్చలకు కారణమైంది. ఇలాంటి వారి మాటల ట్రాప్‌లో.. వారి రాజకీయ వ్యూహాల్లో కొన్ని పార్టీలు.. నేతలు చిక్కుకుపోయారు. సవాలు ఎదురైనప్పుడు.. కఠిన పరిస్థితులు ఎదురైనప్పుడు.. కులం.. మతం..వర్గం.. ప్రాంతం. లాంటివి పక్కన పెట్టేసి ముందు మనమంతా భారతీయులమన్న ఐక్యతను ప్రదర్శించాల్సిన అవసరం ఉంది. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి.. ఇప్పటివరకు జరిగిన దాడులకు భిన్నమైంది. ఎందుకంటే ఇప్పటివరకు జరిగిన దాడుల వేళ.. తాము చేసే మారణకాండకు బలి అయ్యే వాళ్లు ఎవరు? అన్నది తేడా లేకుండా చేసేవారు. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడి మాత్రం అందుకు భిన్నంగా.. నువ్వు ఏ మతానికి చెందిన వాడివి? అన్న ప్రశ్నను సంధించి.. తాము కోరుకున్న సమాధానం వస్తే వదిలేయటం.. లేదంటే పిట్టల్ని చంపినట్లుగా చంపేస్తూ మారణకాండకు పాల్పడ్డారు. ఇలాంటి వేళలో.. దేశంలోని ముస్లింలు జరిగిన దారుణ ఘటనను ఖండించాల్సిన సమయం ఆసన్నమైంది. ఎందుకంటే.. మతం పేరుతో విరుచుకుపడి.. దేశ ప్రజల మధ్య మతం పేరుతో చిచ్చు పెట్టే కిరాతకానికి పాల్పడిన వారి చర్యను ఖండించాల్సిందే. ఇస్లాం అన్నది హింసను ప్రోత్సహించదన్న విషయాన్ని చాటి చెప్పాల్సిందే. ముస్లింలు తమ కమిట్ మెంట్‌ను ప్రదర్శించాల్సిన అవసరం ఏమిటి? అంటూ మాట్లాడేవారు కొందరు ఉంటారు.కానీ.. వారంతా మర్చిపోతున్న విషయం ఏమంటే.. ఈసారి జరిగిన ఉగ్రదాడి హిందూ – ముస్లింల మధ్య చిచ్చు రేపటం.. వారి మధ్యనున్న బంధాన్ని బలహీనపర్చే కుట్ర ఉందన్నది మర్చిపోకూడదు. ఇలాంటి వేళలో.. దేశంలోని ముస్లింలు తమ సోదరులైన హిందువులపై జరిగిన మారణకాండను తాము ఖండిస్తున్నామని.. మతం పేరుతో చేసే ఈ తరహా రాక్షస చర్యల్ని తాము మద్దతు ఇవ్వమని.. ఉగ్రవాదులకు.. ఉగ్రసంస్థలకు వార్నింగ్ ఇచ్చేలా వీధుల్లోకి రావాల్సి ఉంటుంది. సోదరభావం ఒకవైపు నుంచి మాత్రమే ఎందుకు ఉండాలి? రెండువైపులా ఉంటుందన్న విషయాన్ని ముస్లింలు తమ చేతలతో చెప్పాల్సిన అవసరం ఉంది. ఈ దేశంలో హిందువులు – ముస్లింలు ఇద్దరూ కలిసి కట్టుగా ఉన్నారన్న విషయాన్ని ప్రపంచానికి చాటి చెప్పటంతో పాటు.. హిందువులకు కష్టం వస్తే తాము అండగా ఉన్నామని.. అదే సమయంలో ముస్లింలకు కష్టం వస్తే తాము నిత్యం అండగా నిలుస్తామన్న సందేశాన్ని భారతీయులుగా ఇవ్వాల్సిన టైం వచ్చేసింది. పహల్గాం ఉగ్ర ఘటన తర్వాత వస్తున్న వీడియోలు.. చేస్తున్న వ్యాఖ్యల్ని చూసినప్పుడు.. ఉగ్రవాదులు మతం పేరు అడిగి మారణకాండకు పాల్పడ్డారని.. హిందువులు అంతా ఐక్యంగా ఉండాలంటూ ఊదరగొడుతున్న వారు అంతకంతకూ ఎక్కువ అవుతున్నారు. ఈ వాదన తప్పా.. రైటా? అన్నది ఇక్కడ చర్చ కాదు. ఎందుకుంటే.. ఇలా ఎవరికి వారు విభజనకు గురై.. రెండు సమూహాలుగా మారటం వల్ల ఉగ్రవాదులు ఈ దేశంలోని రెండు మతాలకు చెందిన ప్రజల మధ్య ఐక్యతను చెడగొట్టేందుకు చేసిన కుట్రను సక్సెస్ చేసిన వాళ్లమవుతాం. ఈ కోణాన్ని గుర్తించి దేశ వ్యాప్తంగా ఉన్న ముస్లింలు పహల్గాం నరమేధానికి తాము వ్యతిరేకమని.. బాధితులైన హిందూ సోదరుల వెంట తాము ఉన్నామన్న విషయాన్ని స్పష్టం చేయటంతో పాటు.. మతం పేరుతో చిచ్చు పెట్టేందుకు ప్లాన్ చేసిన ఉగ్రసంస్థలకు వార్నింగ్ ఇవ్వాల్సిన టైం వచ్చింది. ఈ విషయాన్ని దేశవ్యాప్తంగా ఉన్న ముస్లింలు ఎంత త్వరగా గుర్తిస్తే అంత మంచిదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.



**జమ్ము సాయి కల్యాణ్,**
**పొలిటికల్ అనలిస్టు,**
**మేనేజింగ్ డైరెక్టర్,**
**జనస్వరం మీడియా.**

---

## పశువైద్యుల సేవలను గౌరవిస్తూ..

# వరల్డ్ వెటరినరీ డే




ప్రతి సంవత్సరం ఏప్రిల్ నెల చివరి శనివారం నాడు జరుపుకునే వరల్డ్ వెటరినరీ డే పశువైద్యులు, వారి అమూల్యమైన సేవలను గౌరవించే ఒక ప్రత్యేక సందర్భం. ఈ రోజు జంతువుల ఆరోగ్యం, సంక్షేమం, మానవ–జంతు సంబంధాలను బలోపేతం చేయడంలో పశువైద్యులు చేసే కృషిని స్మరించడానికి ఒక వేదికగా నిలుస్తుంది. పశువైద్య రంగం ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేయడం, జంతు సంరక్షణలో అవగాహన కల్పించడం ఈ రోజు ప్రధాన లక్ష్యం.

**వరల్డ్ వెటరినరీ డే.. చరిత్ర :**
వరల్డ్ వెటరినరీ డే మొదట 2000లో వరల్డ్ వెటరినరీ అసోసియేషన్ (డబ్ల్యూవీఏ) ఆధ్వర్యంలో ప్రారంభమైంది. ఈ రోజు ఏటా జరుపుకోవడం ద్వారా పశువైద్య వృత్తి విలువను ప్రపంచవ్యాప్తంగా గుర్తించాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం రూపొందించారు. ప్రతి సంవత్సరం ఒక నిర్దిష్ట థీమ్‌ను ఎంచుకొని, ఆ థీమ్ చుట్టూ కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలు, సమావేశాలు నిర్వహిస్తూ ఉంటారు. ఈ రోజు పశువైద్యులు ఎదుర్కొనే సవాళ్లను చర్చించడానికి వారి సహకారాన్ని ప్రోత్సహించడానికి ఒక అవకాశంగా పనిచేస్తుంది.

**2025లో వరల్డ్ వెటరినరీ డే :**
2025లో వరల్డ్ వెటరినరీ డే ఏప్రిల్ 26న నిర్వహిస్తు వస్తున్నారు. ఈ సంవత్సరం థీమ్ ఇంకా అధికారికంగా ప్రకటించబడలేదు, కానీ గత సంవత్సరాల్లో "వన్ హెల్త్", "యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్", "పశువైద్యుల సామర్థ్యం" వంటి అంశాలు థీమ్‌లుగా ఎంచుకున్నారు. ఈ రోజు సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**సెమినార్లు, వర్క్ షాపులు :** జంతు ఆరోగ్యం, వ్యాధి నివారణ, ఆధునిక పశువైద్య సాంకేతికతలపై చర్చలు.

**ఉచిత ఆరోగ్య శిబిరాలు :** గ్రామీణ ప్రాంతాల్లో పెంపుడు జంతువులు, పశుసంపదకు ఉచిత వైద్య సేవలు.

**అవగాహన కార్యక్రమాలు :** జంతు సంరక్షణ, ఆరోగ్యం, జంతు క్రూరత్వ నివారణపై ప్రజలకు అవగాహన కల్పించడం.

**అవార్డులు, గుర్తింపులు :** పశువైద్య రంగంలో అత్యుత్తమ సేవలు అందించిన వారిని సన్మానించడం.

**పశువైద్యుల పాత్ర, ప్రాముఖ్యత :**
పశువైద్యులు కేవలం జంతువుల ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా, మానవ ఆరోగ్యం, ఆహార భద్రత, పర్యావరణ సమతుల్యతను కూడా కాపాడే కీలక పాత్ర పోషిస్తారు. వారి కృషి కింది అంశాలలో స్పష్టంగా కనిపిస్తుంది.

**జంతు ఆరోగ్య సంరక్షణ :**
– పెంపుడు జంతువులు, పశుసంపద, వన్యప్రాణులకు వ్యాధి నివారణ, చికిత్స, శస్త్రచికిత్సలను అందిస్తారు.
– టీకాలు, నియమిత ఆరోగ్య తనిఖీలు, పరాన్నజీవుల నియంత్రణ ద్వారా జంతువుల ఆరోగ్యాన్ని కాపాడతారు.

**ఆహార భద్రత :**
– పశుసంపద నుండి వచ్చే ఆహార ఉత్పత్తులు (పాలు, మాంసం, గుడ్లు) సురక్షితంగా ఉండేలా చూస్తారు.
– జంతుజన్య వ్యాధులు మానవులకు సంక్రమించకుండా నిరోధిస్తారు (జూనోసిస్).

**వన్ హెల్త్ భావన :**
– మానవులు, జంతువులు, పర్యావరణం మధ్య సమతుల్యతను కాపాడే "వన్ హెల్త్" భావనను ప్రోత్సహిస్తారు.
– యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్ (ఏఎంఆర్) వంటి సమస్యలను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషిస్తారు.

**పర్యావరణ సంరక్షణ :**
– వన్యప్రాణుల సంరక్షణ, జీవవైవిధ్యం, పర్యావరణ సమస్యలపై పనిచేస్తారు.
– విపత్తు సమయాల్లో జంతువుల రక్షణ, పునరావాసంలో సహకరిస్తారు.

**భారతదేశంలో పశువైద్య సేవలు :**
భారతదేశం వ్యవసాయ ఆధారిత దేశం కావడంతో, పశువైద్య రంగం ఇక్కడ అత్యంత కీలకం. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలో పశుసంపద ముఖ్యమైన భాగం కాగా, పశువైద్యులు రైతులకు, పశుపాలకులకు అండగా నిలుస్తారు.

**భారతదేశంలో పశువైద్య సేవలు కింది విధాలుగా పనిచేస్తాయి**

**పశువైద్య ఆసుపత్రులు, డిస్పెన్సరీలు :** గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో జంతువులకు వైద్య సేవలు అందిస్తాయి.

**మొబైల్ వెటరినరీ యూనిట్లు :** దూర ప్రాంతాల్లో జంతువులకు చికిత్స అందించడానికి వీటిని ఉపయోగిస్తారు.

**వ్యాక్సినేషన్ కార్యక్రమాలు :** ఫుట్ అండ్ మౌత్ డిసీజ్ (ఎఫ్ఎండీ), బ్రూసెల్లోసిస్ వంటి వ్యాధుల నివారణ కోసం టీకాలు అందిస్తారు.

**పశుసంపద బీమా :** రైతులకు ఆర్థిక భద్రత కల్పించడానికి పశువైద్యులు ఈ పథకాలలో సహకరిస్తారు.

వరల్డ్ వెటరినరీ డే సందర్భంగా భారతదేశంలో పలు స్థానిక కార్యక్రమాలు, అవగాహన శిబిరాలు, ఉచిత వైద్య సేవలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు రైతులు, పశుపాలకులు, సాధారణ ప్రజలకు జంతు సంరక్షణ గురించి అవగాహన కల్పిస్తాయి.

**పశువైద్య రంగం ఎదుర్కొంటున్న సవాళ్లు :**

**సాంకేతిక నైపుణ్యం లోపం :** గ్రామీణ ప్రాంతాల్లో ఆధునిక పశువైద్య సాంకేతికతలు అందుబాటులో లేకపోవడం.

**అవగాహన లోపం :** జంతు ఆరోగ్యం, సంరక్షణ గురించి ప్రజలలో తగినంత అవగాహన లేకపోవడం.

**యాంటీమైక్రోబియల్ రెసిస్టెన్స్ :** అతిగా యాంటీబయోటిక్‌ల ఉపయోగం వల్ల ఈ సమస్య పెరుగుతోంది.

**ఆర్థిక సమస్యలు :** గ్రామీణ రైతులు, పశుపాలకులకు వైద్య సేవలు అందుబాటులో ఉండకపోవడం.

భవిష్యత్తులో, ఆధునిక సాంకేతికతలు (టెలిమెడిసిన్, డ్రోన్ డెలివరీ సిస్టమ్స్), విద్యా కార్యక్రమాలు, ప్రభుత్వ సహకారంతో ఈ సవాళ్లను అధిగమించవచ్చు. పశువైద్య విద్యను ప్రోత్సహించడం, గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సౌకర్యాలను మెరుగుపరచడం ద్వారా ఈ రంగం మరింత బలోపేతం కాగలదు.

**వరల్డ్ వెటరినరీ డే సందర్భంగా.. :**

**స్థానిక కార్యక్రమాలలో పాల్గొనడం :** ఉచిత ఆరోగ్య శిబిరాలు, సెమినార్లు, లేదా అవగాహన కార్యక్రమాలలో భాగం కావడం.

**పెంపుడు జంతువుల సంరక్షణ :** వారి పెంపుడు జంతువులకు నియమిత ఆరోగ్య తనిఖీలు మరియు టీకాలు అందించడం.

**సోషల్ మీడియా క్యాంపెయిన్‌లు :** #WorldVeterinaryDay హ్యాష్‌ట్యాగ్‌తో పశువైద్యుల సేవల గురించి అవగాహన కల్పించడం.


**స్వచ్ఛంద సేవలు :** స్థానిక జంతు సంరక్షణ సంస్థలతో కలిసి పనిచేయడం లేదా విరాళాలు అందించడం.

**ముగింపు :**
వరల్డ్ వెటరినరీ డే కేవలం ఒక జ్ఞాపక రోజు మాత్రమే కాదు, జంతువులు, మానవుల మధ్య బంధాన్ని బలోపేతం చేసే ఒక ఉద్యమం. పశువైద్యులు తమ అచంచలమైన సేవల ద్వారా జంతు ఆరోగ్యం, ఆహార భద్రత, పర్యావరణ సమతుల్యతను కాపాడుతున్నారు. ఈ రోజున, మనమంతా వారి కృషిని గౌరవించడంతో పాటు, జంతు సంరక్షణ, ఆరోగ్యం కోసం మన వంతు బాధ్యతను నిర్వర్తించాలి. వరల్డ్ వెటరినరీ డే 2025 సందర్భంగా, జంతువుల పట్ల కరుణ, సమాజం పట్ల బాధ్యతతో ముందుకు సాగుదాం.

**– నిర్మలా జ్యోతి**

# 2026 చివరికి టార్గెట్

- హైవే, రైల్వే ప్రాజెక్టుల పూర్తిపై అధికారులకు మంత్రి జనార్ధన్‌రెడ్డి ఆదేశం
- భూసేకరణ, అటవీ క్లియరెన్స్ సమస్యలు పరిష్కరించుకోవాలని నిర్దేశం
- నిర్దిష్ట ప్రణాళికతో ముందుకెళ్లాలని సూచన

**అమరావతి, ఏప్రిల్ 25 (జనస్వరం) :** రాష్ట్రంలో చేపట్టిన జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులను 2026 డిసెంబరు నాటికి పూర్తి చేయాలని రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం అమరావతి సచివాలయంలో జాతీయ రహదారులు, రైల్వే శాఖ ఉన్నతాధికారులతో 2వ టాస్క్‌ఫోర్స్ కమిటీ సమీక్షా సమావేశం నిర్వహించారు. గత డిసెంబరులో నిర్వహించిన తొలి టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశంలో చర్చకు వచ్చిన అంశాలపై సాధించిన ప్రగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. మంత్రి జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా ఆయా ప్రాజెక్టులను వేగంగా పూర్తిచేసేందుకు నిర్దిష్ట కార్యాచరణ ప్రణాళికతో ముందుకు సాగాలన్నారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు భూసేకరణ, అటవీ క్లియరెన్స్ వంటి పెం డింగ్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించుకుని, నిర్ణీత కాల వ్యవధిలో జాతీయ రహదారులను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గతంలో జాతీయ రహదారుల పనుల్లో భాగంగా సీనరేజీ చార్జీల ముందస్తు చెల్లింపులు జరిగేవని, ప్రస్తుతం బిల్లు వచ్చిన తర్వాత చెల్లించే వెసులుబాటు కాంట్రాక్టర్లు ఇచ్చారని అధికారులు తెలిపారు. రాష్ట్రంలో జరుగుతున్న హైవే ప్రాజెక్టులకు ఇప్పటికి 237 కిలోమీటర్ల మేర భూసేకరణ పూర్తయ్యిందని అధికారులు తెలిపారు. మిగిలిన భూసేకరణ కూడా త్వరితగతిన పూర్తిచేయాలని మంత్రి వారికి సూచించారు. ఓర్వకల్లు, కృష్ణపట్నం పారిశ్రామిక పట్టణాలను రైల్వేలైన్లకు అనుసంధానం చేయాలని ఆదేశించారు. కాగా, రాష్ట్రంలోని ఓడరేవులు, విమానాశ్రయాలు, వీసీఐసీ, హెచ్‌బీఐసీ వంటి పారిశ్రామిక కారిడార్లకు జాతీయ రహదారులను అనుసంధానం చేసేందుకు నేషనల్ హైవేస్ అథారిటీ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి నిర్వహించిన సమీక్షలో పలు పెండింగ్ పనులకు ఆమోదం లభించింది.

## రాంటేక్ గ్రామంలో అంబేద్కర్ జయంతి వేడుకలు




**ముధోల్, ఏప్రిల్ 25 (జనస్వరం) :** భారత రాజ్యాంగం నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి శుక్రవారం రాంటేక్ గ్రామంలో ఎంతో ఘనంగా నిర్వహించారు. జై భీమ్ సేన యూత్, గ్రామ ప్రజలు కలసి అంబేద్కర్ విగ్రహనికి పూలదండలు వేసి నివాళులర్పించారు. తొంగ్లే గంగాధర్ పాటు గుండేరావ్ గోపాల్ కలసి పంచశీల జెండా నీలి జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం బౌద్ధ సంప్రదాయంతో బుద్ధ వందనాలు అందరూ కలిసి చేశారు. వారు మాట్లాడుతూ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అంటరానివారుగా పరిగణించబడే పేద కుటుంబంలో పుట్టినా ఎదురుచూపులు కాచుకుంటూ ఎదిగి వచ్చారన్నారు. సాంఘిక పరమైన ఆర్థికపరమైన అవమానాలతో నిరంతరం పోరాడుతూ స్వయంకృషితో పైకి వచ్చారు. ఎన్ని కష్టాలు ఎదురైనప్పటికీ విదేశాలలో విద్యాభ్యాసం పూర్తిచేసి జాతి గర్వించే స్థాయికి ఎదిగారని కొనియాడారు.సమాజంలోని అంటరానితనాన్ని నిర్మూలించేందుకు అంబేద్కర్ చేసిన కృషి మరువలేనిదన్నారు. ఆయన రాజ్యాంగం ద్వారా సమాజంలోని అన్ని వర్గాల వారికి సమన్యాయం చేశారని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో ప్రతిఒక్కరూ ముందుకెళ్లాలని సూచించారు. అనంతరం ఢీజే సౌండ్ ముందర అంబేద్కర్ మాటలు పెట్టుకుంటూ నృత్యాలు చేశారు.

## జైబాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమం ప్రారంభం



**బొంరాస్‌పేట, ఏప్రిల్ 25 (జనస్వరం) :** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు శుక్రవారం జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమాన్ని వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, ప్రోగ్రాం ఇన్చార్జ్ ఫయుం ఖురేషి మండలంలోని మదన్ పల్లి గ్రామంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేష్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జయకృష్ణ, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సింలు గౌడ్, కొడంగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రశాంత్, నాయకులు కృష్ణంరాజు, రామచంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతో రైతులకు ఊరట..

- సుబ్బారెడ్డి సాగర్ చైర్మన్ అప్పారావు
- ఏలూరు వెంకటపతి రాజు చెరువు కాలువకు పూడికతీత పనులుకు శంకుస్థాపన



**ప్రత్తిపాడు, ఏప్రిల్ 25 (జనస్వరం) :** కూటమి ప్రభుత్వంతో రైతులకు చిరకాల సమస్యగా మిగిలిన కాలువల సమస్యలకు పరిష్కారం లభించిందని సుబ్బారెడ్డి సాగర్ చైర్మన్ ఇళ్ల అప్పారావు అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ఆదేశానుసారం ఏలూరు వెంకటపతి రాజు చెరువు దగ్గర నుండి ప్రత్తిపాడు వరకు తొమిది కిలోమీటర్లు పొడవున కాలువలు పూడిగా తీత పనులకు సుబ్బారెడ్డి సాగర్ చైర్మన్ ఇళ్ల అప్పారావు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరు సర్పంచ్ రొంగల సత్యనారాయణ, టి.రాయవరం సర్పంచ్ తట్టవర్తి సుబ్బారావు, అడ్డాల త్రిమూర్తులు, మదినే వెంకన్నదొర, కొట్టేటి అబ్బులు, ఇరిగేషన్ డి ఇ రాజేంద్ర ప్రసాద్, జైఈ ఇబ్రహీం, ప్రత్తిపాడు నీటి సంఘ డైరెక్టర్లు వనపర్తి భద్రం, సింగిలిదేవి సత్తిబాబు, పల్లిబోయిన వెంకటరమణ, టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలలో ఉచితంగా విద్య పొందడానికి ఫస్ట్ క్లాస్ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి

ఎంఈఓ వి.రాజబాబు



**ప్రత్తిపాడు, ఏప్రిల్ 25 (జనస్వరం) :** ప్రత్తిపాడు మండలంలో ప్రైవేట్ పాఠశాలలో ఉచిత విద్య పొందేందుకు పిల్లల తల్లిదండ్రులు దరఖాస్తు చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి వి రాజబాబు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ 2025 – 26 విద్యా సంవత్సరానికి సం బంధించి ప్రైవేటు పాఠశాలలో 1వ తరగతిలో పిల్లలను ఉచితంగా చేర్పించుటకు సీఎం చంద్ర బాబు నాయుడు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం అవకాశం కల్పించింది. అందుకు ఈ నెల 28వ తేదీ నుండి మే 15వ తేదీ వరకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆన్లైన్‌లో దరఖాస్తు చేసుకునేందుకు తల్లిదండ్రుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు ఆదాయ ధృవీకరణ పత్రం, కుల ధృవీకరణ పత్రాలు తీసుకుని మీ సేవ, గ్రామ సచివాలయంలో కానీ ఆన్లైన్ చేయించుకోవాలని ఎంఈఓ రాజ బాబు తెలియజేశారు

## శంఖవరంలో ఘనంగా ప్రపంచ మలేరియా దినోత్సవం




**శంఖవరం, ఏప్రిల్ 25 (జనస్వరం) :** ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా స్థానిక గ్రామ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ఆర్‌వివి సత్యనారాయణ ఆధ్వర్యంలో డాక్టర్ ఎస్ ఎస్ రాజీవ్ కుమార్ అధ్యక్షతన శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ ఆర్‌వివి సత్యనారాయణ మాట్లాడుతూ ఆగస్టు 20 1897ల సర్ రోనాల్డ్ రాజ్ ఆడ అనాఫిలిస్ దోమ కడుపులో పరాన్న జీవి ఉందని గుర్తించారని తెలియజేశారు. అందరిలో మలేరియాపై అవగాహన వస్తేనే మలేరియా అంతమవుతుందని తెలియజేశారు. డాక్టర్ ఎస్ రాజీవ్ కుమార్ మాట్లాడుతూ దోమ కాటు వల్ల వచ్చే ఆరోగ్య సమస్యలపై వివరించారు, దోమకాటు వాళ్లు వచ్చే వ్యాధులు నివారణకు తీసుకోవలసిన తగు జాగ్రత్తలను సూచించారు. నీటి నిలువలు ఉన్న ప్రదేశాలను మట్టితో కప్పి వేయాలని, నీరు నిల్వ ఉండే పాత్రలపై మూతలు వేయాలని పిలుపునిచ్చారు. తద్వారా దోమల వ్యాప్తిని తగ్గించవచ్చని దాని ద్వారా మలేరియాను అరికట్టవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దంత వైద్యులు డాక్టర్ రవిశంకర్, సీహెచ్ఓ మేరీ మణి, పీహెచ్ఎన్ కృష్ణకుమారి, హెచ్‌వీ ఏవి సూర్యనారాయణమ్మ, కే విజయ కుమారి, పీహెచ్సీ లాబ్ ఇన్చార్జ్ రాజ శేఖర్, హెల్త్ సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో పూర్ణామార్కెట్ దుర్గాలమ్మ ఆలయ కూడలి వద్ద మానవహారం

- జనసేన పార్టీ ప్రకటించిన మూడు రోజుల సంతాప దినాలలో భాగంగా మానవహారం నిర్వహించిన పార్టీ శ్రేణులు




**విశాఖపట్నం, ఏప్రిల్ 25 (జనస్వరం) :** పహల్గాం ఉగ్ర దాడిని నిరసిస్తూ, ఆ దాడిలో మృతులకి సంతాప సూచకంగా జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపు మేరకు జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ పిలుపు మేరకు శుక్రవారం పూర్ణా మార్కెట్ వద్ద గల దుర్గాలమ్మ ఆలయ కూడలి వద్ద మానవహారం కార్యక్రమం నిర్వహించారు. దుర్గాలమ్మ కూడలి వద్ద పార్టీ శ్రేణులు పాకిస్తాన్‌కి, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం పార్టీ శ్రేణులు మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగ్రవాదాన్ని ముగింపు చేయడమే లక్ష్యంగా కూటమి పాలన ఉంటుందని పార్టీ శ్రేణులు పలికారు. కార్యక్రమంలో జనసేన పార్టీ శ్రేణులు, కూటమి నేతలు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో లజీజ్ అఫేర్ తొలి ఔట్ లెట్ ప్రారంభం



**హైదరాబాద్, ఏప్రిల్ 25 (జనస్వరం) :** నార్త్ ఇండియన్ ఫుడ్‌కి ప్రసిద్ధి చెందిన లజీజ్ అఫేర్ ఇప్పుడు హైదరాబాద్ లో ఎంట్రీ ఇచ్చింది. జూబ్లిహిల్స్ రోడ్ నంబర్ 45లో ఈ రెస్టారెంట్ ను ఏర్పాటు చేశారు. ఓపెనింగ్ సెరిమొనీలో ఇన్నాటో హాస్పిటాలిటీ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ యశ్ త్రివేదీ, లజీజ్ అఫేర్, తదితరులు పాల్గొన్నారు. 1999లో ప్రియాంక్ సుఖిజా ఈ బ్రాండ్ ను ప్రారంభించారు. నాటి నుంచి నేటి వరకు ఫుడ్ లవర్స్ ను లజీజ్ అఫేర్ ఆకట్టుకుంటోంది. ట్రెడిషనల్ కర్రీస్, తందూరీ కబాబ్, లేటెస్ట్ వంటకాలతో కూడిన ప్రత్యేకమైన మెనూ ఇందులో స్పెషాలిటీగా చెప్పొచ్చు. ఇవన్నీ హైదరాబాదీల మనసు దోచేస్తాయి. వారికి నార్త్ ఇండియన్ అనుభూతిని అందిస్తాయి. మటన్ షికంపురి, పత్తర్ కా ఘోష్, షాదీ కా లాల్ చికెన్, దాల్ లజీజ్ వంటి ప్రత్యేక వంటకాలు నోరూరిస్తాయి. ఇన్నాటో హాస్పిటాలిటీ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ యశ్ త్రివేదీ మాట్లాడుతూ లజీజ్ అఫేర్ ను హైదరాబాద్ కు తీసుకురావడం సంతోషకరమని చెప్పారు. ఇది నగరవాసులకు అద్భుతమైన డైనింగ్ ఎక్స్ పీరియన్స్ అందిస్తుందని తెలిపారు. సంప్రదాయం, ఆధునికతల మేళవింపును భోజన ప్రియులకు పరిచయం చేసేందుకు తాము సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. కాగా, లజీజ్ అఫేర్ లో ఏప్రిల్ 26 నుంచి లంచ్, డిన్నర్ చేయొచ్చు. రుచికరమైన భోజనాన్ని ఆస్వాదిస్తూ, ఒక మధురానుభూతిని ఇందులో పొందవచ్చు.

## అంగన్వాడీ కేంద్రంలో గ్రాడ్యుయేషన్ డే



**హైదరాబాద్, ఏప్రిల్ 26 (జనస్వరం) :** జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్‌లో శుక్రవారం అంగన్వాడి సెంటర్ల పిల్లల గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సీఎన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రైవేట్ స్కూల్‌లకు ధీటుగా అంగన్వాడి సెంటర్‌లలో అందుతున్న ప్లే స్కూల్, విద్యను సద్వినియోగం చేసుకోవాలని కార్పొరేటర్ సీఎన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తల్లిదండ్రులకు సూచించారు. ఎన్ఎస్‌బి నగర్ అంగన్వాడి సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో టీచర్లు అరుణ, ధనలక్ష్మి, అనిత, ఇతర టీచర్‌లు, సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సైకత శిల్పం ఆవిష్కరణ

- ఛలో వరంగల్ సభ విజయవంతం కోసం పూరీ తీరాన సైకత శిల్పం
- 25 ఏళ్ల సంబరానికి ప్రతి ఒక్కరూ తరలి రావాలని రవీందర్ యాదవ్ పిలుపు
- సైకత శిల్పం వీడియోను తన నివాసంలో విడుదల చేసిన ఎమ్మెల్సీ కవిత





**శేరిలింగంపల్లి, ఏప్రిల్ 25 (జనస్వరం) :** బీఆర్ఎస్ నిర్వహిస్తున్న రజతోత్సవ సభకు సంబంధించి పూరీ తీరాన ఏర్పాటు చేసిన సైకత శిల్పాన్ని ఎమ్మెల్సీ కవిత ఆవిష్కరించారు. ఒడిశా రాష్ట్రం పూరీ తీరాన ఛలో వరంగల్ సభ పేరిట శేరిలింగంపల్లికి చెందిన రవీందర్ యాదవ్ సైకత శిల్పాన్ని ఏర్పాటు చేయించారు. అధినేత కేసీఆర్ చిత్రపటంతో పాటుగా ఛలో వరంగల్, 25 ఏళ్ల ప్రస్థానంకు సంబంధించిన వివరాలను అందులో పేర్కొన్నారు. తెలంగాణలోని ప్రతి ఒక్కరు సభకు తరలి రావాలని కోరుతూ ఏర్పాటు చేసిన సైకత శిల్పంకు సంబంధించిన వీడియోను రవీందర్ యాదవ్ ఎమ్మెల్సీ కవితను కలిసి వివరించారు. సైకత శిల్పం వీడియోను చూసి చాలా బాగుందని కితాబు ఇచ్చారు. అందుకు సంబంధించిన వీడియోను ఎమ్మెల్సీ కవిత రవీందర్ యాదవ్‌తో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా పూరీకి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే శేరిలింగంపల్లి నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలని, వారికి అన్ని దగ్గరుండి చూసుకోవాలని రవీందర్ యాదవ్‌కు ఎమ్మెల్సీ కవిత సూచించారు. ఉద్యమ స్ఫూర్తిని చాటేలా శేరిలింగంపల్లి గులాబీ సైన్యం కదిలి రావాలని స్పష్టం చేశారు. భారీ సంఖ్యలో సభకు తరలివస్తామని రవీందర్ యాదవ్ కవితకు తెలిపారు. ఇంటికి ఒక్కరూ తమ నియోజకవర్గం నుంచి తరలి రానున్నట్లుగా స్పష్టం చేశారు.

## పహల్గాం ఉగ్రవాద దాడిని ఖండిస్తూ జర్నలిస్టుల కొవ్వొత్తి ర్యాలీ




**హైదరాబాద్, ఏప్రిల్ 26 (జనస్వరం) :** శుక్రవారం, కృష్ణకాంత్ పార్క్ దగ్గర, జూబ్లీహిల్స్ నియోజకవర్గ జర్నలిస్టుల ప్రింట్, ఎలెక్ట్రానిక్, వెబ్ అలాగే యూట్యూబ్ ఛానల్‌కు సంబంధించిన వారు కొవ్వొత్తి ర్యాలీ నిర్వహించారు. పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిని ఖండిస్తూ, నిరసన ర్యాలీ నిర్వహించారు. టెర్రరిస్టులు జరిపిన దాడులలో మన భారతీయులను అతి దారుణంగా కాల్చి చంపడం హేయమైన చర్య అని జర్నలిస్టులు అన్నారు. ఇది చాలా దారుణమైన సంఘటన, తక్షణమే ఉగ్రవాదులను భారతదేశం నుంచి శాశ్వతంగా తరిమి వేయాలని, అలాగే భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా కాకుండా పాకిస్థాన్‌కు తగిన శాస్త్రి చేయాల్సిన ఆవకాశముందని జర్నలిస్టు అభిప్రాయపడ్డారు. భారత ప్రభుత్వం ఉగ్రవాదులను పట్టుకుని అతి దారుణంగా కాల్చి చంపాలని డిమాండ్ చేశారు. మరణించిన వారి కుటుంబాలను భగవంతుడు మనోధర్యం కల్పించాలని ప్రార్థించారు. మృతి చెందిన వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకుంటూ జై భారత్ జై జై భారత అని నినాదం చేశారు.

# ఖబడ్దార్.. ఎమ్మెల్యే జగన్ రెడ్డి

- ఎంపీ కేశినేని చిన్ని వార్నింగ్
- నేనున్నాంటూ ఎన్.ఆర్.ఐలకు ఎంపి కేశినేని చిన్ని భరోసా
- 99 పైసలకే భూములు కేటాయించినట్లు నిరూపించాలని జగన్ రెడ్డికి సవాల్
- ఎమ్మెల్యే జగన్ రెడ్డి అండ్ ఉల్ఫా బ్యాచ్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు
- పెట్టుబడులు పెట్టేవారిపై విమర్శలు చేస్తే ఊరుకోం
- రాష్ట్రానికి పెట్టుబడులు వస్తుంటే జగన్ వికృత చేష్టలకు తెరలేపారు
- కూటమి అధికారంలోకి వచ్చిన 9 నెలల్లో రాష్ట్రానికి రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులు
- ఎన్నారైలు అధైర్యపడద్దు అండగా రాష్ట్ర ప్రభుత్వం
- రాష్ట్రానికి పెట్టుబడులు రావాలి.. పరిశ్రమలు రావాలిలి
- సూట్ కేసు కంపెనీలు పెట్టిన వ్యక్తుల మాటలు నమ్మొద్దు



**విజయవాడ, ఏప్రిల్ 25 (జనస్వరం) :** ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నాడనే భరోసాతో, ఆయన విజన్‌పై ఉన్న నమ్మకంతో అమెరికాలో సంపాదించిన డబ్బులతో రాష్ట్రాభివృద్ధి కోసం పెట్టుబడులు పెట్టి పరిశ్రమల స్థాపించటానికి వస్తున్న ఎన్.ఆర్.ఐలపై అసత్య ఆరోపణలతో బురద చల్లటానికి ప్రయత్నిస్తే సహించేదిద లేదు.. ఖబడ్దార్ అంటూ పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్ రెడ్డి అండ్ బ్యాచ్‌ను ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. ఎన్.ఆర్.ఐలకు నేనున్నాంటూ భరోసా ఇచ్చారు. ఎన్.ఆర్.ఐలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా రాష్ట్ర ప్రభుత్వంతో పాటు అన్ని విధాలుగా తాను కూడా సహకారం అందిస్తానని తెలిపారు. ఎన్ఆర్ఐలతో పాటు ఇతర పారిశ్రామికవేత్తలు ఏపిలో పెట్టుబడులు పెట్టడానికి ఎలాంటి సంకోచం లేకుండా ముందుకు రావాలని ఆహ్వానించారు. ఏపీ పారిశ్రామిక అభివృద్ధికి కృషి చేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం తరఫున ఆహ్వానం పలికారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వస్తున్న ఎన్ఆర్ఐలను వెనక్కి పంపించేందుకు వైసీపీ ఎమ్మెల్యే జగన్ అండ్ బ్యాచ్ చేస్తున్న అసత్య ఆరోపణలను ఖండిస్తూ విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) గురునానక్ కాలనీలోని పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ గత ఐదేళ్లలో జగన్ చేసిన అవినీతి, కుంభకోణాలు బయటపడతాయనే భయంతో ప్రజల దృష్టి మరల్చేందుకు జగన్ అండ్ బ్యాచ్ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు వస్తున్న ఎన్.ఆర్.ఐలను వెనక్కి పంపించేందుకు అసత్య ఆరోపణలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తన ఐదేళ్ల పాలనలో రాష్ట్రానికి ఒక కంపెనీ కూడా తీసుకు రావటం చేతకానీ జగన్‌కి తెలిసింది.. డ్రామాలు ఆడటం.. ఒక్కటే అంటూ ఎద్దేవా చేశారు. ఇప్పుడు రాష్ట్రానికి వచ్చే పెట్టుబడులను వెనక్కి పంపించేందుకు ఆ కంపెనీలపై అసత్య ఆరోపణలు చేయటం జగన్ రెడ్డి అండ్ బ్యాచ్ డ్రామా కంపెనీ ఒక పనిగా పెట్టుకుందన్నారు. సీఎంగా చంద్రబాబు పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి ఇప్పటి వరకు రాష్ట్రంలో పరిశ్రమలకు రూ.7 లక్షల కోట్ల పెట్టుబడులు ఏపీకి వచ్చాయన్నారు. భారీ పెట్టుబడులు రాష్ట్రానికి రావటంతో ప్రజలకు ఉపాధి ఉద్యోగావకాశాలు మెరుగైయ్యాయని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు కృషి చేస్తున్న క్రమంలో వాటిని అడ్డుకునేందుకు పులివెందుల ఎమ్మెల్యే వై.ఎస్.జగన్ రెడ్డి వికృత చేష్టలు, చర్యలకు పాల్పడుతున్నాడని మండిపడ్డారు. రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులతో రాష్ట్రం స్వర్ణాంధ్ర దిశగా ప్రయాణిస్తుంటే ఎప్పుడు కుట్రలు, కుతంత్రాలతో రాజకీయాలు నడిపే పులివెందుల జగన్ రెడ్డి మరో కుట్రకు తెరదీశాడన్నారు. జగన్ తన హయంలో ఒక పరిశ్రమను తీసుకురాకపోగా, పెట్టుబడుల కింద విశాఖలోని శారద పీఠానికి 15 ఎకరాలు రూ.15 లక్షలకే, వైజాగ్‌లోని మధురవాడలో రూ.1,500 కోట్లు విలువ చేసే 97.30 ఎకరాల భూమిని రూ.187 కోట్లకే రియల్ ఎస్టేట్ కంపెనీ అయిన మాజీ మంత్రి కొట్టు బ్రదర్స్ కంపెనీ బి.ఆర్.పి.ఎల్ (గతంలో కంపెనీ పేరు ఎన్.సి.సి)కి, వీరితో పాటు హెట్రో కంపెనీకి 81 ఎకరాలు రూ.20 కోట్లకే ఇచ్చినట్లు వెల్లడించారు. జగన్ కోట్ల రూపాయలు విలువ చేసే భూముల్ని అతి తక్కువ ధరకే ఇచ్చిన శారద పీఠం, రియల్ ఎస్టేట్ కంపెనీలు పెట్టుబడులు తెస్తాయా అంటూ జగన్ అండ్ బ్యాచ్ సమాధానం చెప్పాలంటూ ఎంపి కేశినేని శివనాథ్ సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రానికి పరిశ్రమలు రావాలి.. పెట్టుబడులు తీసుకురావాలని సీఎం చంద్రబాబు నాయకత్వంలో ప్రజాప్రతినిధులందరూ కృషి చేస్తుంటే, రాష్ట్రానికి రాబోయే పెట్టుబడులు వెనక్కివెళ్లిపోయే విధంగా జగన్ డ్రామాలు నడిపిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్ ఒక దొంగ, అందుకు జగన్ ఎప్పుడు ఎదుటి వారిని దొంగగా చిత్రీకరించటానికి ప్రయత్నం చేస్తుంటాడన్నారు. ఏ విదేశీ కంపెనీ అయినా పెట్టుబడి పెట్టాలంటే ముందుగా పరిశ్రమ స్థాపించబోయే రాష్ట్ర ప్రభుత్వంతో అగ్రిమెంట్ చేసుకుంటుంది. అగ్రిమెంట్ చేసుకున్న తర్వాత ఆఫీస్ ఏర్పాటు చేసుకోవటం జరుగుతుంది. అయితే జగన్ రెడ్డి తన బ్యాచ్ తోటి పరిశ్రమలు రాకముందే ఇక్కడ ఆఫీస్ లేదనే డ్రామాలు నడిపిస్తున్నాడన్నారు. ప్రభుత్వంతో ఒప్పందాలు కుదుర్చుకున్న తర్వాత ఒప్పందాల ప్రకారం కంపెనీలు కార్యాలయాలు ప్రారంభిస్తాయన్నారు. అంతవరకు కమ్యూనికేషన్ పాయింట్ కోసం ఎక్కడో ఒకచోట చిన్న ఆఫీస్ పెడతారన్నారు. పరిశ్రమలు పెట్టాలంటే ముందుగా భారీ స్థాయిలో కార్యాలయాలు నిర్మించారని, తాత్కలికంగా ఒక కార్యాలయం ఏర్పాటు చేసుకుంటారని తెలిపారు. అదే విధంగా ఉర్సా కంపెనీ వ్యవహరిస్తుందన్నారు. ఈ కంపెనీ సీఈఓ పి.కౌశిక్ గతంలో ఏర్పాటు చేసిన జోబాక్స్ కంపెనీ 400 మిలియన్ డాలర్ల టర్నోవర్‌కి చేరుకుందని, ప్రమోటర్ టి.జయశంకర్ హాల్ మార్క్ గ్రూప్ చైర్మన్ హాల్ మార్క్ గ్రూప్ కంపెనీ టర్నోవర్ 2.5 మిలియన్ డాలర్లగా వుందన్నారు. అలాగే మరో ప్రమోటర్ పి.సురేష్ ఎంటర్ ప్రెన్యూర్‌గా మంచి పేరు సంపాదించుకున్నారని, కేఆర్కే టెక్, షోహన్ హెూల్డింగ్స్, ఫస్ట్ కన్సల్టింగ్ గ్రూప్ సంస్థలను ఏర్పాటు చేసి దాదాపు 75 మిలియన్ల డాలర్ల టర్నోవర్‌కు చేరుకున్నారన్నారు. కె.హరీష్ ఎంటర్ ప్రెన్యూర్‌గా కోయాంట్ సోల్యూషన్స్, హ్యాజ్ గ్రానైట్స్ వంటివి ఎన్నో కంపెనీలు ఏర్పాటు చేసి వందలాది మందికి ఉపాధి అవకాశాలు కల్పించారని తెలిపారు. ఉర్సా కంపెనీ సీవోవో ఏ.సతీష్ క్లౌడ్ అండ్ ఏఐ టెక్నాలజీ నిపుణుడిగా ఉన్నాడన్నారు. ఉర్సా కంపెనీలోని ప్రమోటర్లకు సుమారు రూ.3,700 కోట్లపైనే నెట్ వర్త్ ఉందని, అంత నెట్ వర్త్ వున్న వ్యక్తులు ఏపీలో డేటా సెంటర్ పెట్టడానికి ముందుకి వస్తే.. వీళ్లకి 99 పైసలకే స్థలం ఇచ్చామని ఎమ్మెల్యే జగన్ రెడ్డి అండ్ బ్యాచ్ విషప్రచారం చేస్తుందని మండిపడ్డారు. దమ్ముంటే జగన్ 99 పైసలకే స్థలం కేటాయించినట్లు నిరూపించాలని సవాల్ విసిరారు. 56 ఎకరాల్లో 100 ఎండబ్యూ డేటా సెంటర్‌ను రూ.5196 కోట్ల వ్యయంతో, 3.5 ఎకరాల్లో ఐటీ స్పేస్ కార్యాలయాన్ని రూ81 కోట్లు చెల్లించి 48 నుంచి 52 నెలల్లో 5 ఫేజ్‌ల్లో పూర్తి చేయాలి. డేటా సెంటర్‌కు ఎకరానికి రూ.లక్షల చొప్పున, ఐటీ ఆఫీసుకు ఎకరా రూ.కోటి చొప్పున భూమి కేటాయించారు. ప్రభుత్వ విధివిధానాల ప్రకారం ఈ సంస్థకు భూ కేటాయింపులు జరిగాయన్నారు. విదేశాల నుంచి వచ్చి ఇక్కడ పరిశ్రమలు పెట్టాలనుకునే కంపెనీలకు ముందుగా ఇక్కడ ఆఫీస్ కూడా ఉండదనే కనీస పరిజ్ఞానం మాజీ సీఎం లేకుండా పోయిందని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్యే జగన్ 21 క్లౌడ్ కంపెనీలు పెట్టాడు. ఆ 21 క్లౌడ్ కంపెనీల్లో ఒక కంపెనీకి కూడా ఆఫీస్ లేదు. సిలికాన్ బిల్డర్స్, మార్వెల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, ఫాలోమ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, రేషన్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, ఇన్‌స్పైర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, ఇన్‌స్పైర్ హెూటల్స్, క్యాప్ స్టన్ ఇన్ ఫ్రా, ఉటోపియా ఇన్ ఫ్రా ఇలాంటి 21 సూట్ కేస్ కంపెనీలు పెట్టిన చరిత్ర జగన్ సొంతమన్నారు. ఆఫీస్ అడ్రస్‌లు కూడా లేని సూట్ కేస్ కంపెనీలు పెట్టిన జగన్ రెడ్డి రాష్ట్రానికి పెట్టుబడి పెట్టడానికి వచ్చే ఎన్.ఆర్.ఐలను విమర్శించటం సిగ్గుచేటన్నారు. జగన్‌కి అసలు కంపెనీ స్ట్రక్చర్‌పై ఏ మాత్రం అవగాహన లేదన్నారు. ఎక్కడైనా పరిశ్రమలకు భూములు కేటాయించేటప్పుడు టెండర్ వేస్తారా. విదేశాల్లో కూడా ఎక్కడైనా పెట్టుబడిదారులకు అనుకూలమైన భూమిలిచ్చి పరిశ్రమలు తెచ్చుకుని ఉద్యోగాలు అవకాశాలు పెంచుకుంటారు. కంపెనీలకు భూమలు కేటాయించేటప్పుడు టెండర్లకి పిలవాలని జగన్ అనటం హాస్యప్పదంగా ఉందన్నారు. గత ఐదు సంవత్సరాల్లో రాష్ట్రాన్ని అథోగతి పాలు జేసిన వారికి బుద్ధి చెప్పే విధంగా, ఎన్.ఆర్.ఐలు రాష్ట్రంలో పెట్టుబడలు పెట్టి పరిశ్రమలు స్థాపించి యువతకి ఉద్యోగాలు కల్పించాలని కోరారు. సూట్ కేసు కంపెనీలు పెట్టిన వ్యక్తుల మాటలు నమ్మొద్దన్నారు. జగన్ కి రాష్ట్రం అభివృద్ధి చెందటం అసలు ఇష్టం లేదన్నారు. ప్రపంచ బ్యాంక్ నుండి అమరావతికి నిధులు రాకుండా వుండేందుకు విపరీతంగా ప్రయత్నాలు చేశాడని వివరించారు. రాష్ట్రంపై, యువతపై జగన్ వైఖరి పగబట్టినట్లుగా ఉందన్నారు. రాష్ట్రం అభివృద్ధి సాధించాలని, యువతను వృద్ధిలోకి తీసుకురావాలనే ఆలోచన లేదని అందుకే ఇటువంటి డ్రామాలు ఆడుతున్నారన్నారు. అలాగే జగన్ రెడ్డి ఆడే డ్రామాలో భాగంగానే రోజా, గుడివాడ అమర్నాథ్, విజయవాడ మాజీ ఎంపీ డ్రామాలు ఆడుతున్నారని, వీరంతా జగన్ డ్రామా కంపెనీలో డ్రామా ఆర్టిస్టులన్నారు. తనపై ఎలాంటి రాజకీయ విమర్శలు చేసినా ఊరుకుంటాను కానీ, పెట్టుబడులు పెట్టడానికి వచ్చే ఎన్ఆర్ఐలను భయపెట్టడానికి ప్రయత్నిస్తే సహించేది లేదన్నారు. భారీ మెజార్టీతో ఓడిపోయిన వ్యక్తుల గురించి ఆలోచించి సమయం వృద్ధా చేయదల్చుకోలేదన్నారు. రాష్ట్ర క్యాబినెట్ తీసుకున్న నిర్ణయాన్ని తనని అడ్డుగా పెట్టి రాష్ట్రాభివృద్ధిని అడ్డుకోవాలని చూడటం వారి దుర్మార్గపు ఆలోచనకు నిదర్శనమన్నారు. నాపై విమర్శలు చేసిన వ్యక్తి సామాన్య వ్యక్తి రాజకీయాల నుంచి తప్పుకున్న వ్యక్తి.. ప్రజలందరికీ జగన్ అండ్ బ్యాచ్ ఆడుతున్న డ్రామాలు ఎలక్షన్ ముందే అర్ధమైయ్యాయన్నారు. వారి మాటలు ఎవరు విశ్వసించటం లేదన్నారు. పులివెందుల ఎమ్మెల్యే ఎనాడు ఒక రూపాయి సాయం చేయలేదన్నారు. ఇరవై ఐదేళ్లుగా ఎన్.ఆర్.ఐలు రాష్ట్రాభివృద్ధిలో కృషి చేస్తున్నారు. ఇటీవల విజయవాడ వరదల సమయంలో ఎమ్మెల్యే జగన్ కోటి రూపాయల విరాళం ప్రకటించాడు. ఆ కోటి ఎవరికి ఇచ్చాడో ఇప్పటి వరకుక ఎవరికి తెలియదన్నారు. జగన్‌కి టెక్నాలజీపై ఎలాంటి అవగాహన లేదని, అలాంటి వ్యక్తి అసత్య ఆరోపణలకు అధైర్యపడకుండా ముందుకు వచ్చి పెట్టుబడులు పెట్టి రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఎవరైనా ఎన్.ఆర్.ఐల జోలికి, పెట్టుబడి దారుల జోలికి వస్తే ఖబడ్దార్ జాగ్రత్త, నేను వారికి తోడుగా వుంటానంటూ ఎంపి కేశినేని శివనాథ్ తెలిపారు. పెట్టుబడిదారులకు ఎలాంటి ఇబ్బంది కలిగించిన తస్మాత్ జాగ్రత్త వెంటపడి వెంటపడి తరిమికొడతామని హెచ్చరించారు.

## జమ్మూ కాశ్మీర్ ఉగ్రదాడిని ఖండించిన అనంతపురం న్యాయవాదులు



**అనంతపురం, ఏప్రిల్ 25 (జనస్వరం) :** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదులు చేసిన దుశ్చర్యను ఖండిస్తూ అనంతపురం జిల్లా అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కోర్టు నుండి క్లాక్ టవర్ వరకు న్యాయవాదులు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొని ఉగ్రవాదాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ దాడిలో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోవడం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతి చెందిన వారికి సంతాపం తెలుపుతూ, గాయపడినవారికి త్వరితగతిన వైద్యసాయం అందించాలన్న డిమాండ్‌ను ప్రదర్శనలో న్యాయవాదులు వినిపించారు. మృతుల కుటుంబ సభ్యులకు సంఘీభావం ప్రకటించారు. ఈ నిరసన ర్యాలీలో ప్రముఖ న్యాయవాది, జనసేన అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు కుంటిమద్ది జయరాం రెడ్డి కీలకపాత్ర పోషించగా, ఆయనతో పాటు అనేకమంది సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జయరాం రెడ్డి మాట్లాడుతూ, "దేశ భద్రతను లక్ష్యంగా పెట్టుకుని ఇలాంటి దాడులను అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం," అని తెలిపారు.

## పది ఫలితాల్లో లిటిల్ బర్డ్స్ స్కూల్ విద్యార్థుల ప్రభంజనం



**ఏలూరు, ఏప్రిల్ 25 (జనస్వరం) :** పట్టణంలోని పడమర వీధిలో ఉన్న లిటిల్ బర్డ్స్ హైస్కూల్ విద్యార్థులు ఈ సంవత్సరం ఎస్ఎస్ సీ. (2024-25) ఫలితాల్లో అద్భుత విజయాన్ని సాధించి ప్రభంజనం సృష్టించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ జోన్ 2 చైర్మన్, జనసేన పార్టీ ఏలూరు ఇంచార్జ్ రెడ్డి అప్పల నాయుడు శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విజేత విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు, ఆశీర్వచనాలు అందించారు. ప్రతిభాశాలి విద్యార్థుల్లో సీహెచ్.చరణ్ సాయి 594/600, ఏ. మృదుల సాయి దుర్గా 591/600, పీ. మేఘన 591/600 మార్కులు సాధించి ఏలూరు సిటీలోని నాన్-కార్పొరేట్ పాఠశాలలలో టాపర్లుగా నిలిచారు. వీరిద్దరూ 594 మార్కులతో మొదటి స్థానం పొందినందుకు రెడ్డి అప్పల నాయుడు ప్రత్యేకంగా ప్రశంసలు కురిపించారు. అంతేకాకుండా 550 మార్కులకుపైగా సాధించిన మరికొద్ది 33 మంది విద్యార్థులకు కూడా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్లు, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విజేత విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ, మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రెడ్డి అప్పల నాయుడు ఆకాంక్షించారు.

## ఎన్టీఆర్ జిల్లా సమస్యలపై సీఎం చంద్రబాబును కలిసిన నెట్టెం శ్రీరఘురాం



**అమరావతి, ఏప్రిల్ 25 (జనస్వరం) :** ఎన్టీఆర్ జిల్లాలోని ప్రాధాన్యమైన సమస్యలు, అభివృద్ధి అవసరాలపై టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి నెట్టెం శ్రీరఘురామ్ సీఎం చంద్రబాబును వెలగపూడి సచివాలయంలో ప్రత్యేకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీ రఘురాం జిల్లాలో ప్రజలను వేధిస్తున్న పలు ప్రధాన సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు

**పాలేటి బ్రిడ్జి మరమ్మత్తులు :** గత సంవత్సరం కురిసిన భారీ వర్షాల కారణంగా జగ్గయ్యపేట-ముక్త్యాల మార్గంలోని పాలేటి బ్రిడ్జి తీవ్రంగా దెబ్బతిందని, అక్కడ హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

**ఖమ్మం-సత్తెనపల్లి నేషనల్ హైవే కనెక్టివిటీ :** కృష్ణా నదిపై నిర్మాణంలో ఉన్న ముక్త్యాల-మాదిపాడు బ్రిడ్జిని ఖమ్మం జిల్లా గండ్రాయి, జగ్గయ్యపేట, ముక్త్యాల మార్గాల ద్వారా ఒక వైపు ఖమ్మం నేషనల్ హైవేతో, మరో వైపు మద్దెపాడు ద్వారా సత్తెనపల్లి వద్ద ఉన్న నేషనల్ హైవేతో అనుసంధానం చేయాలని సూచించారు.

**ఇనాం భూముల సమస్య :** ఇనాం భూముల యజమానులు తమ ఆస్తులను అమ్ముకోలేక, తాకట్టు పెట్టుకోలేక, అసలు తమకున్నదేనా అన్న అనిశ్చితితో ఇబ్బందులు పడుతున్నారని, వీరికి శాశ్వత హక్కులు కల్పిస్తూ భూములపై ఉన్న నిషేధాన్ని తొలగించాలని కోరారు.

**ముక్త్యాల ఎత్తిపోతల పథకం :** జగ్గయ్యపేట నియోజకవర్గ ప్రజల కల అయిన ముక్త్యాల ఎత్తిపోతల పథకాన్ని తక్షణమే ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. ఈ పథకం ద్వారా జగ్గయ్యపేట, వత్సవాయి, పెనుగంచిప్రోలు మండలాల్లో 38,627 ఎకరాలకు సాగునీరు, 30 గ్రామాలకు తాగునీరు అందించే అవకాశం ఉందని వివరించారు. గత టీడీపీ ప్రభుత్వంలో నిధులు కేటాయించి శంకుస్థాపన చేసిన ఈ పథకాన్ని జగన్ ప్రభుత్వం పూర్తిగా అలక్ష్యం చేసిందని విమర్శించారు.

ఈ సమావేశంలో జిల్లాకు కావలసిన మౌలిక సదుపాయాల కల్పన, సాగునీటి పథకాల వేగవంతీకరణపై చర్చ జరగ్గా, సీఎం చంద్రబాబు సమస్యలపై సానుకూలంగా స్పందించినట్లు సమాచారం.

## రహదారులపై పశువుల స్వేచ్ఛా సంచారం

- ప్రమాదాల ముప్పు పెరుగుతోంది
- చింతపల్లిలో వాహనదారుల ఆందోళన
- ప్రభుత్వం జోక్యం చేసుకోవాలి





**చింతపల్లి, ఏప్రిల్ 25 (జనస్వరం) :** మండలంలోని గ్రామీణ ప్రాంత రహదారులపై పశువుల సంచారం పెరుగుతోంది. వీటి వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అనేక రోడ్డు ప్రమాదాలకు కారణమవుతున్న ఈ పరిస్థితిని అరికట్టేందుకు ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. రహదారుల ఇరువైపులా ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం ద్వారా పశువుల రాకపోకలపై నియంత్రణ సాధించవచ్చని వాహనదారులు సూచిస్తున్నారు. గ్రామీణ ప్రజలలో అవగాహన కల్పించేలా చైతన్య కార్యక్రమాలు చేపట్టాలన్న డిమాండ్ కూడా ఉంది. రాత్రివేళల్లో పశువులు రహదారులపై నిద్రించడం వాహనదారుల ప్రాణాలకు ముప్పుగా మారుతోంది. ప్రధాన రహదారులపై పశువులను వదిలిపెట్టే యజమానులపై పశుసంవర్ధక శాఖ చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, జరిమానాలు విధించాలన్నది వాహనదారుల కోరిక. పశువుల సంచార ప్రాంతాలలో వాహనదారులను హెచ్చరిక ఇవ్వడానికి ప్రభుత్వం ప్రత్యేక సంకేత బోర్డులు ఏర్పాటు చేయాలని సూచనలు ఉన్నాయి. ఇది ప్రమాదాలను నివారించడంలో సహాయపడుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. గ్రామీణ ప్రాంతాలలో పశువుల సంరక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక గోశాలలను నిర్మించి, అక్కడ పశువులను ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఇది పశువుల సంక్షేమానికి తోడ్పడడంతో పాటు రోడ్డు ప్రమాదాలను కూడా నివారించగలదని వాహనదారుల అభిప్రాయం.

## కశ్మీర్ ఉగ్రదాడిని ఖండిస్తూ గుడివాడలో జనసేన మానవహారం



**గుడివాడ, ఏప్రిల్ 25 (జనస్వరం) :** కశ్మీర్ ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండిస్తూ జనసేన పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు మూడు రోజుల పాటు నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు ఇప్పటికే పార్టీ కార్యదర్శిత్వం ప్రకటించింది. ఈ క్రమంలో మూడో రోజు శుక్రవారం గుడివాడ జనసేన పార్టీ ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్ నేతృత్వంలో స్థానిక ఏలూరు రోడ్డులోని ప్రజావేదిక నుండి జనసేన పార్టీ కార్యాలయం వరకు మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ఎన్టీఆర్ స్టేడియం వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు హాజరై సంఘీభావం ప్రకటించారు. ప్రత్యేకంగా ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు వేమూరి త్రినాథ్, ప్రధాన కార్యదర్శి సాయన రాజేష్, టీడీపీ నాయకులు చెరుకూరి జగన్, వెంగండ్ల చిన్ని, ఐటీ కోఆర్డినేటర్ చింత రామకృష్ణ, గుండు వెంకట్రావు, సుంకర వెంకట్, కోసూరి ఆంజనేయులు, పాడల పూర్ణ, షరీఫ్, సత్యనారాయణ, తోట వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు వీరమహిళలు సౌమ్య, భవాని, దుర్గా, శిరీష, తెలుగు మహిళ నాయకురాలు వీరమాచినేని శైలజ చౌదరి కూడా పాల్గొని ఉగ్రవాదాన్ని ఖండిస్తూ, దేశ భద్రత కోసం కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

## బస్సులో మృతి చెందిన మహిళ భవానిగా గుర్తింపు



**పులివెందుల, ఏప్రిల్ 25 (జనస్వరం) :** అనంతపురం జిల్లా తాడపత్రి నుంచి కొండాపురం మీదుగా పులివెందుల వెళుతున్న ఆర్టీసీ బస్సులో సింహాద్రిపురం మండలంలోని బలపనూరు వద్ద గురువారం ఓ మహిళ బస్సులోనే ప్రాణాలను వదిలిన విషయం తెలిసిందే. ఆమె సింహాద్రిపురం మండలంలోని చెర్లోపల్లికి చెందిన భవానిగా పోలీసులు గుర్తించారు. ప్రస్తుతం ఆమె తాడిపత్రిలో నివాసం ఉంటున్నారు. భవాని కూతురు కోసం పులివెందుల వెళుతుండగా మార్గమధ్యంలో మృతి చెందింది. బహుశా గుండె పోటుతో మృతి చెంది ఉండవచ్చని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# క్రీస్తు సంగీతంలో నిస్వార్థమైన సేవలందించినందుకే గిన్నిస్ రికార్డ్

- గిన్నిస్ వరల్డ్ రికార్డు తనపై మరింత బాధ్యత పెంచింది
- ఎషువ బెత్ హాలెల్ మినిస్ట్రీస్ ఫౌండర్ దండిగి అగస్టిన్ వెల్లడి




**విజయవాడ, ఏప్రిల్ 25 (జనస్వరం) :** వాయిద్యకారులు అనేక మందిని తయారు చేయాలనే లక్ష్యంతో హల్లెల్ మ్యూజిక్ స్కూల్‌ను ప్రారంభించినట్లు ఎషువ బెత్ హాలెల్ మినిస్ట్రీస్ ఫౌండర్ తెలిపారు. శుక్రవారం ఏలూరు రోడ్‌లోనే గుణదళం మెట్రోపాలిటన్ చర్చి నందు సంగీతంలో గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన సందర్భంగా సంగీతంలో ప్రావీణ్యం సాధించిన విద్యార్థులకు ప్రశంస పత్రాలను అందించారు. అనంతరం దండిగి ఆగస్టిన్ మాట్లాడుతూ దాదాపు 18 దేశాల్లో ఉన్న 7,500 మంది విద్యార్థులకు ఉచితంగా సంగీత విద్యను నేర్పించామన్నారు. ఆన్లైన్‌లో వెయ్యి 90 మంది విద్యార్థులు మ్యూజిక్ ప్లే చేసి, కొన్ని వీడియోలు పంపించడం జరిగిందన్నారు. గిన్నెస్ వారు 1046 మంది విద్యార్థులను గుర్తించి పార్టీసిపెంట్స్‌కి, స్కూల్‌కు గిన్నిస్ రికార్డు ఇచ్చారని తెలిపారు. విజయవాడ గుణదలలోని హల్లెల్ మ్యూజిక్ స్కూల్ ఈ గిన్నిస్ రికార్డును పొందిందన్నారు. హల్లెల్ మ్యూజిక్ స్కూల్ 2020 డిసెంబర్ ఒకటైన ప్రారంభించామని, ఆన్లైన్ లో మ్యూజిక్ క్లాసులు ఉచితంగా ఇస్తున్నామని చెప్పారు. ఏడు సంవత్సరాల నుంచి 80 సంవత్సరాల వయస్సు ఉన్నవారు ఎవరైనా నేర్చుకోవచ్చని తెలిపారు. ఈ కోర్స్ పూర్తిగా ఉచితమని, ఎటువంటి ఫీజు లేదన్నారు. దాదాపు 18 దేశాల్లో ఉన్న 7,500 మంది విద్యార్థులకు ఉచితంగా సంగీత విద్యను నేర్పించామని తెలిపారు. తమ ఫోన్ నెంబర్‌కు సంప్రదిస్తే అందరికి ఉచిత విద్యను అందిస్తామన్నారు. విద్యార్థులకు ప్రోత్సాహకంగా ఉండేందుకు అనేక అంతర్జాతీయ అవార్డులు తీసుకున్నామన్నారు. గిన్నీస్ వరల్డ్ రికార్డు కోసం రెండు సంవత్సరాల నుంచి ప్రయత్నించి, మూడో ప్రయత్నంగా దీన్ని సాధించామన్నారు. ఆన్లైన్ లో వెయ్యి 90 మంది విద్యార్థులు కొన్ని ప్లే చేసి, వీడియోలు పంపించడం జరిగిందన్నారు. గిన్నెస్ వారు 1046 మందిని గుర్తించి పార్టీసిపెంట్స్, స్కూల్‌కు గిన్నిస్ రికార్డు ఇచ్చారని తెలిపారు. డిసెంబర్ 9న రిచెర్ స్టన్నింగ్ ఆన్లైన్ లో ఇచ్చారని, భౌతికంగా దీనికి సంబంధించి విజయవాడలో ఈ రికార్డులు అందజేశారని చెప్పారు. గతంలో కూడా అనేక రికార్డులు సాధించారన్నారు. తన సేవలను గుర్తించి ఇంజినియస్ చాం వరల్డ్ రికార్డు వారు గోల్డెన్ ఐకానిక్ అవార్డును తనకు ప్రత్యేకంగా ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆగస్టిన్ కుటుంబ సభ్యులతో పాటు హల్లెల్ మ్యూజిక్ స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

# విశ్రాంత ఉపాధ్యాయుడు రెంటాల చిన్న పుల్లయ్య నేత్రదానం

గొప్ప మానవతా కార్యానికి ప్రేరణ




**పులివెందుల, ఏప్రిల్ 25 (జనస్వరం) :** పట్టణంలోని జొన్న వెంకటయ్య వీధికి చెందిన విశ్రాంత తెలుగు ఉపాధ్యాయుడు రెంటాల చిన్న పుల్లయ్య (76) మంగళవారం కన్నుమూశారు. ఆయన మృతి పట్ల కుటుంబ సభ్యులు ఘనమైన మానవతా నిర్ణయం తీసుకుని, నేత్రదానానికి అంగీకరించారు. ఈ సందర్భంగా మృతుని భార్య వరదమ్మ, కుమారుడు పుల్లయ్య, కుమార్తె హరిత, కోడలు విజయ కుమారి, అల్లుడు శివకుమార్‌లు నేత్రదానానికి అంగీకారం తెలపడంతో, జిల్లా అంధత్వ నివారణ సంస్థ, స్నేహిత అమృత హస్తం సేవాసమితి నేత్ర సేకరణ కేంద్రం అధ్యక్షుడు రాజుకు సమాచారం అందించారు. వెంటనే టెక్నీషియన్ హరీష్ తో కలిసి మృతుని నివాసానికి చేరుకుని కార్నియాలను సేకరించి, హైదరాబాద్‌లోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపారు. ఈ సందర్భంగా సేవాసమితి అధ్యక్షుడు రాజు మాట్లాడుతూ, "మరణానంతరం మట్టిలో కలిసిపోతున్న నేత్రాలను దానం చేసి, అంధులకు చూపు అందించడం గొప్ప మానవీయత. కుటుంబంలో మరణమొచ్చిన సందర్భంలో వెంటనే 7093204537/9966509364 నంబర్లకు సమాచారం ఇవ్వాలని, అంధ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలి" అని కోరారు. ఈ కార్యక్రమంలో ఉచిత విద్యా ఉపాధ్యాయ బృందానికి చెందిన చలపతి, బంధువులు, స్నేహితులు, సేవాసమితి సభ్యులు పాల్గొని కుటుంబాన్ని అభినందించి, కృతజ్ఞతలు తెలిపారు.

# మలేరియా నిర్మూలన బాధ్యత అందరిదీ

- ఆరోగ్యశాఖ సిబ్బందితో కలిసి చింతపల్లిలో భారీ ర్యాలీ
- చింతపల్లి క్రాంతి ఆసుపత్రి సూపరిండెంట్ ఇంద్ర ప్రియాంక




**చింతపల్లి, ఏప్రిల్ 25 (జనస్వరం) :** మలేరియా నిర్మూలన బాధ్యత అందరిదీ. ఆరోగ్యవంతమైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ ఆరోగ్యశాఖకు సహకరించాలని చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రి సూపరిండెంట్ డా.ఇంద్ర ప్రియాంక అన్నారు. శుక్రవారం ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని చింతపల్లి మండల కేంద్రంలో మలేరియా నిర్మూలనపై అవగాహన కల్పించేందుకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్.వి.నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి డా. కె. సౌమ్య, చింతపల్లి ఎంపీడీఓ యు.వి.ఎస్. శ్రీనివాసరావు తో కలిసి ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అపడమిక్ సీజన్ ప్రారంభం కాబోతున్న నేపథ్యంలో ఇంటి పరిసరాల పరిశుభ్రతతో పాటు గ్రామ పరిసరాల పరిశుభ్రత పాటిస్తే దోమలు వృద్ధి చెందే అవకాశాలు ఉండవన్నారు. దోమ కాటుకు గురై చిన్నపాటి జ్వరం సంభవిస్తే ఏఎన్ఎం, ఆశా కార్యకర్త సలహాలు సూచనలతో దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తరలి వెళ్లి రక్త పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ర్యాలీలో ఆరోగ్య సిబ్బంది మలేరియా నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించారు. శుభ్రత, జ్వరలక్షణాల నిర్లక్ష్యం చేయకూడదని, ఆరోగ్యశాఖ సూచనలు పాటించాలని పిలుపునిచ్చారు. మలేరియా రహిత సమాజం నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలనే సంకల్పంతో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అన్ని శాఖల అధికారులు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# జమ్ముకశ్మీర్ ఉగ్రదాడిపై జనసేన పార్టీ మానవహారం

విజయవాడ పాత బస్టాండ్ వద్ద సంతాప కార్యక్రమం







**విజయవాడ, ఏప్రిల్ 25 (జనస్వరం) :** జమ్ముకశ్మీర్‌లోని పెహల్గామ్ ప్రాంతంలో ఇటీవల చోటు చేసుకున్న ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వీరజవాన్లకు గౌరవప్రదంగా నివాళులర్పించేందుకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో మూడు రోజుల సంతాప దినాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో గురువారం స్థానిక పాత బస్టాండ్ వద్ద మానవహారం కార్యక్రమాన్ని జనసేన పార్టీ ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జనసేన పార్టీ పొలిటికల్ ఎఫైర్స్ కమిటీ చైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ఉగ్రవాద చర్యలను తీవ్రంగా ఖండిస్తూ, దేశం కోసం ప్రాణాలర్పించిన జవాన్ల త్యాగాన్ని కొనియాడారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను, రాష్ట్ర కార్యదర్శి, విజయవాడ తూర్పు నియోజకవర్గం, పార్లమెంట్ సమన్వయకర్త అమ్మిశెట్టి వాసు, రాష్ట్ర కార్యదర్శి, ఏపీఐఐసీ డైరెక్టర్ మండలి రాజేష్ పాల్గొన్నారు. ఇతర ముఖ్య నాయకులుగా మైలవరం నియోజకవర్గ ఇంచార్జ్ అక్కల్లా రామ్మోహన్ గాంధీ, సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త బోలిశెట్టి వంశీకృష్ణ, పీఏసీ సభ్యురాలు పోతిరెడ్డి అనిత, నందిగామ నియోజకవర్గ సమన్వయకర్త తంబళ్లపల్లి రమాదేవి, గన్నవరం మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గరికిపాటి శివ శంకర్, గుడివాడ నాయకులు సందు పవన్, కృష్ణా పెన్నా కోఆర్డినేటర్లు రావి సౌజన్య, జనసేన మహిళ నేత తిరుపతి అనూష తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర కమిటీ సభ్యులు, నియోజకవర్గ ఇన్చార్జులు, నగర కమిటీ, డివిజన్ కమిటీ, జనసేన శ్రేణులు, ఐటీ కోఆర్డినేటర్లు, ధార్మిక మండలి సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని దేశభక్తిని చాటారు. ఈ సందర్భంగా జవాన్లకు అంకితంగా నిశ్చలంగా నిలబడి సంతాపాన్ని తెలిపిన జనసేన కార్యకర్తలు, ప్రజలకు దేశ భద్రతపై అవగాహన కల్పిస్తూ ఉగ్రవాదాన్ని ఖండించారు.

# షెడ్యూల్ ప్రాంతాల్లో ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలి

గిరిజన సంఘం డిమాండ్



**విఆర్ పురం, ఏప్రిల్ 25 (జనస్వరం) :** ఆదివాసులకు 100 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ఉపాధ్యాయ నియామకాలకు ప్రత్యేక ఆర్డినెన్స్ జారీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ రేఖపల్లి మండల ఆదివాసీ గిరిజన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి పూనెం ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ, ఇటీవల విడుదలైన మెగా డీఎస్సీలో ఆదివాసులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ, "అరకులో జరిగిన ఎన్నికల సభలో ఆదివాసీ దినోత్సవం సందర్భంగా సీఎం జీఓ నెం 3 చట్టబద్ధతపై హామీ ఇచ్చారు. కానీ మెగా డీఎస్సీలో ఐటీడీఏ పరిధిలో గిరిజన సంక్షేమ శాఖ పోస్టులు మాత్రమే నోటిఫై చేసి, కేవలం కొద్దిపాటి పోస్టులే ఆదివాసులకు కేటాయించారు. ఇది 1/70 చట్టాన్ని ఉల్లంఘించడం, ఆదివాసులకు తీరని అన్యాయం చేయడమే" అన్నారు. షెడ్యూల్ ఏరియాల్లో ఆదివాసులకు మాత్రమే ఉపాధ్యాయ నియామకాలు జరగాలని, ఇందుకోసం ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకురావాలని, ఆదివాసీ స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం మండల నాయకులు కారం సుందరయ్య, చిక్కాల రామారావు, పిసా కార్యదర్శి సారా పాండురాజు, సోడి చందరావు తదితరులు పాల్గొన్నారు. భవిష్యత్తులో షెడ్యూల్ ఏరియాల్లో నిరుద్యోగ ఆదివాసి యువకులతో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# తాగునీటి పంపిణీకి గ్రామ పంచాయతీ కృషి

ముత్యాలమ్మ జాతర సందర్భంగా ప్రత్యేక చర్యలు







**చింతపల్లి, ఏప్రిల్ 25 (జనస్వరం) :** గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ జాతరను పురస్కరించుకుని గ్రామ పంచాయతీ తరపున తాగునీటి పంపిణీకి ప్రత్యేక ఏర్పాట్లు చేసామని స్థానిక సర్పంచ్ దురియా పుష్పలత అన్నారు. శుక్రవారం నీటిపారుదల శాఖ జేఈ గడుతూరి స్వర్ణలత, పంచాయితీ కార్యదర్శి శ్రీధర్‌తో కలిసి గ్రామంలోని ప్రతి వీధికి తాగునీరు అందించేందుకు ట్రాక్టర్‌తో తాగునీటి ట్యాంకర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి వీధికి తాగునీటి సరఫరా చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. తాగునీరు పొదుపుగా వినియోగించాలని, దానిని వృథా చేస్తే చర్యలు తప్పవు అన్నారు. అలాగే, గ్రామ పరిసరాల్లో ప్లాస్టిక్ వ్యర్థాలు, కవర్లు ఎక్కడపడితే అక్కడ పడేయొద్దని, పంచాయతీరాజ్ చట్టం ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని పంచాయతీ అధికారులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# వికలాంగులకు ట్రై సైకిళ్లు, వీల్ చైర్ పంపిణీ



**విజయవాడ, ఏప్రిల్ 25 (జనస్వరం) :** పశ్చిమ నియోజకవర్గంలోని 42వ, 46వ, 47వ, 56వ డివిజన్లకి చెందిన నలుగురు దివ్యాంగులు సుమలత, కర్ణాటక చిన్నమ్మాయి, పేరాబత్తుని హేమశ్రీ, ఎన్.దుర్గా ప్రసాద్‌లకు ఎంపీ కేశినేని శివనాథ్ ట్రై సైకిళ్లు, వీల్ చైర్ ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ దివ్యాంగులకు సీఎం చంద్రబాబు ఆరువేల రూపాయల పెన్షన్ ఇచ్చి ఆదుకుంటున్నారన్నారు. బడుగు బలహీన వర్గాలకు పేద వారికి సాయం చేయటంలో టీడీపీ ముందుంటుందన్నారు. ట్రై సైకిళ్లు, వీల్ చైర్ అందుకున్న లబ్ధిదారులు ఎంపీ కేశినేని శివనాథ్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గన్నే ప్రసాద్ (అన్న), రాష్ట్ర కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు, మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫతావుల్లాహ్, తెలుగు మహిళా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా, వాణిజ్య విభాగ జిల్లా అధ్యక్షుడు సొలంకి రాజు, టీడీపీ సీనియర్ నాయకులు బొప్పన భవకుమార్, మాజీ మేయర్ కోనేరు శ్రీధర్, మాజీ మేయర్ తాడి శకుంతల, ఎన్టీఆర్ జిల్లా ఎంఎస్ఎంఈ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మాదిగాని గురునాథం, పశ్చిమ నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు సుఖాసి సరిత, పశ్చిమ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు ఆర్.మాధవ, పశ్చిమ నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు నమ్మిభాను ప్రకాష్, బీసీ నాయకులు పట్నాల హరిబాబు, క్లస్టర్ ఇన్చర్జ్ ధనేకుల సుబ్బారావు, లోకేష్, బీసీ సెల్ రాష్ట్ర నాయకులు గుర్రం కొండ, డివిజన్ అధ్యక్షులు నాగోతి రామారావు, శివాజీ ముదిరాజు, ఈశ్వరరావు, నాయకులు శ్యామ్, బడేషా, ఆలీలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పహల్గామ్ ఉగ్రదాడిని ఖండించిన జగ్గంపేట ముస్లింలు



**జగ్గంపేట, ఏప్రిల్ 25 (జనస్వరం) :** పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తూ జగ్గంపేట ముస్లిం సోదరులు శుక్రవారం సున్నీ జామియా మస్జిద్ ప్రాంగణంలో నల్ల రిబ్బన్లు, జెండాలతో నిరసన తెలిపారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ ఎస్.ఏ. గఫూర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గఫూర్ మాట్లాడుతూ, "లష్కరే తోయిబా మిలిటెంట్లు, పాకిస్తాన్ తీవ్రవాదులు టూరిస్టులపై విచక్షణారహితంగా కాల్పులు జరిపి 28 మంది ప్రాణాలు తీసిన ఘటన మనసును కలిచివేసింది. మేము ఈ దాడిని ఇండియన్ ముస్లింలుగా తీవ్రంగా ఖండిస్తున్నాం. మతం అనేది భిన్నంగా ఉండొచ్చు కానీ దేశం ఒకటే. ప్రతి భారతీయునిగా మేము బాధతో కుదిపాలికిపోతున్నాం," అన్నారు. అలాగే, "పాకిస్తాన్‌పై పోరాడటానికి మేమంతా సిద్ధంగా ఉన్నాం. ప్రతి ముస్లిం కుటుంబం నుంచి ఒక యువకుడిని భారత సైన్యంలో పంపించడానికి సిద్ధంగా ఉన్నాం. పాకిస్తాన్ భూభాగంలోకి వెళ్లి వారిని మట్టుబెట్టడానికి తాము వెనుకాడమని" స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉగ్రవాదంపై ఎంత కఠినంగా వ్యవహరించినా, భారత ముస్లింలంతా ప్రభుత్వానికి అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సున్నీ జామియా మస్జిద్ కమిటీ అధ్యక్షుడు షేక్ ఆరిఫ్, ఉపాధ్యక్షుడు డాక్టర్ బాషా, సెక్రటరీ షేక్ రెహమాన్, జాయింట్ సెక్రటరీ ఎం.డి. ఇబ్రహీం, ట్రెజరర్ షేక్ మొహిద్దీన్, సభ్యులు షేక్ వలీ, ఎం.డి. ఖాజా, షేక్ ఖాజు మొహిద్దీన్, షేక్ దాదా, ఎం.డి. ఖలీల్, షేక్ అలీషా, షేక్ నన్ను, షేక్ మీరాషా తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం ఢీకొని పశువు మృతి

వ్యక్తికి తీవ్ర గాయాలు.




**చింతపల్లి, ఏప్రిల్ 25 (జనస్వరం) :** మండలంలోని అంతర్ల ఆదివాసి ట్రస్ట్ సెంటర్ గ్రామ సమీప జాతీయ రహదారిపై శుక్రవారం తెల్లవారు జామున దుర్ఘటన చోటుచేసుకుంది. ముత్యాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాన్ని ముగించుకుని స్వగ్రామాలకు తిరిగి వెళ్తున్న భక్తుల సరసన ఓ ద్విచక్ర వాహనదారుడు రహదారిపై నిద్రి స్తున్న పశువును బలంగా ఢీకొన్నాడు. ఈ సంఘటనలో పశువు అక్కడికక్కడే మృతిచెందగా, మరో పశువు తీవ్రంగా గాయపడింది. వాహనదారుడు వంచుల గ్రామానికి చెందిన లండా బాబి తీవ్రంగా గాయపడ్డాడు. అతనితో పాటు ఉన్న మరో వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. అటుగా వెళ్తున్న ప్రయా ణికులు వెంటనే స్పందించి బాధితులను చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. బాబికి ప్రాథమిక చికిత్స అందించగా, ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్య సేవలు నిమిత్తం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. రహదారులపై పశువుల సంచారాన్ని నియంత్రించే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు అధికారులను కోరుతున్నారు.

# రాణితోపు పార్కులో సూర్యుడి ప్రతిబింబం



**పులివెందుల, ఏప్రిల్ 25 (జనస్వరం) :** పట్టణంలోని స్థానిక ఇందిరమ్మ రాణి తోపు పార్కులోని గర ండాల్ వంక బ్రిడ్జి కాలువలో శుక్రవారం ఉదయం సూర్యుడు ప్రతి బింబం ఆవిష్కృతమైంది. వంక లోని కాలువలో సూర్యకిరణాలు పడడంతో కనువిందు చేస్తున్నాయి. కాలువలో పడిన సూర్యకిర ణాలు పాదాచారులు చూసి ఆహ్లాదం పొందారు. కాలువలో సూర్యకిరణాలు పడిన దృశ్యాన్ని పాదాచారులు కెమెరాలో బంధించారు.

# ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్‌కు మర్యాదపూర్వకంగా కలిసిన పలువురు



**పిఠాపురం, ఏప్రిల్ 25 (జనస్వరం) :** నియోజకవర్గంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పర్యటనకు సంబంధించి ముందస్తు ఏర్పాట్లను పరిశీలించేందుకు ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శ్రీ పిడుగు హరిప్రసాద్ గురువారం పిఠాపురానికి విచ్చేశారు. ఈ సందర్భంగా గోకులం గ్రాండ్ హోటల్‌లో ఆయనను రాష్ట్ర డైరెక్టర్ పెంకే జగదీష్, ఏలేరు ప్రాజెక్టు వైస్ చైర్మన్ వూట నాని బాబు, పిఠాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవి సూర్యప్రకాశ్, నంద్యాల జాన్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిశారు.

# పల్లా మగాడైతే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి

- స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తే టీడీపీ కార్యకర్త చేతిలో ఓటమి ఖాయం
- తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్
- వైసీపీ కోవర్టు అని ఆరోపణలు చేయించడం కాదు
- పల్లా ఇప్పటికే మూడు పార్టీలు మారారు
- నేను మొదటి నుంచి టీడీపీ అభిమానిగానే ఉన్నా
- పల్లా శ్రీనుకు సత్తా ఉంటే బహిరంగ చర్చకు సిద్ధం కావాలని తెలుగు శక్తి సవాల్



**విశాఖపట్నం, ఏప్రిల్ 26 (జనస్వరం) :** టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు నిజంగా మగా డైతే తనతో చర్చకు రావాలని.. తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ సవాల్ చేశారు. ఆదివారం తను చర్చకు సిద్ధంగా ఉంటానని సమయం వేదిక ఎక్కడికి చెబితే అక్కడికి వస్తానని రామ్ స్పష్టం చేశారు. ఇదే విషయమై ఆయన శుక్రవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఇటీవల పల్లా శ్రీనివాసరావు తన పట్ల అనుచిత వ్యాఖ్యలు చేశారని.. అదే విషయాన్ని ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు వద్ద తాను ప్రస్తావిస్తే.. పల్లా శ్రీనివాసరావు అనుచరుడు ప్రసాదుల ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారని రామ్ పేర్కొన్నారు. ఆ పత్రికా ప్రకటనలో తనపై నిరాధారమైన ఆరోపణలు చేశారని.. ఈ క్రమంలోనే తను గాజువాక పోలీస్ స్టేషన్లో, కూడా ఫిర్యాదు చేశానని రామ్ తెలి పారు. అంతేకాకుండా తాను కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాకు, సీబీఐకు ఫిర్యాదు చేశానని తెలిపారు. ఈ క్రమంలోనే పల్లా అనుచరుడు ప్రసాదుల మరోసారి ఒక ప్రకటన విడుదల చేస్తూ.. బి.వి.రామ్ వైసీపీ కోవర్టు అని ఆరోపించారన్నారు. తాను వైసీపీ కోవర్టు అయితే.. ఎందుకు గత ప్రభుత్వంపై యుద్ధం చేశానో తెలియజేయలన్నారు. తాను పల్లా శ్రీనివాసరావు లాగా మూడు పార్టీలు మారలేదని, మొదటి నుంచి కూడా తెలుగుదేశం పార్టీ అభిమానిగానే కొనసాగుతున్నారు. 2009లో ప్రజారాజ్యం పార్టీ ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ.. ఇప్పుడు టీడీపీలో కొనసాగుతున్న పల్లా శ్రీనివాసరావు లాగా నిలకడ లేని మనిషిని కాదన్నారు. గత ఎన్నికలలో పసలేని కోడిగుడ్ల మంత్రిపై భారీ మెజారిటీతో గెలిచానని పల్లా విర్ర వీగుతున్నారన్నారు. గత వైసీపీ అరాచక పాలనకు తోడు చంద్రబాబు చరిష్మా కారణంగా పల్లా భారీ గెలుపు సాధ్యమైందన్నారు. నిజంగా తనకి దమ్ముంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలన్నారు. అప్పుడు టీడీపీ కార్యకర్త చేతిలో కూడా పల్లా శ్రీనివాసరావు చిత్తుచిత్తుగా ఓడిపోవడం ఖాయమని తెలిపారు. అప్పుడు పల్లా శ్రీనివాసరావుపై గాజువాకలో ఎంత వ్యతిరేకత ఉందో రాష్ట్ర ప్రజలు అందరికీ తెలుస్తుందన్నారు. టీడీపీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఒక్కసారి కూడా తీవ్ర స్థాయిలో మాట్లాడలేని పల్లా శ్రీనివాసరావు.. తనను నేరుగా ఎదుర్కొనే ధైర్యం లేక తన అనుచరుడి చేతిలో ఆరోపణలు చేయిస్తున్నారన్నారు. ఈ పరిస్థితుల నేపథ్యంలో ప్రజలకు వాస్తవాలు తెలియాలంటే పల్లా శ్రీనివాసరావు తనతో ముఖాముఖి చర్చకు సిద్ధం కావాలన్నారు.

# గంజాయి సాగు, రవాణను నిరోధించేందుకు చర్యలు తీసుకుంటున్నాం

- ఎస్సై వెంకటేశ్వరరావు
- చింతపల్లిలో అవగాహన కార్యక్రమం
- గిరిజనులలో చైతన్యం కల్పించే దిశగా ర్యాలీ, మానవహారం



**చింతపల్లి, ఏప్రిల్ 25 (జనస్వరం) :** గంజాయి సాగు, రవాణను నిరోధించేందుకు అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్టు చింతపల్లి ఎస్ఐ వెంకటేశ్వరరావు వెల్లడించారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన గంజాయి నిర్మూలన అవగాహన కార్యక్రమం గిరిజనుల్లో చైతన్యం కల్పించే దిశగా కీలకంగా నిలిచింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాసరావు, తహశీల్దారు బి. రవికుమార్, వ్యవసాయ అధికారి శ్రీనివాస్, పశుసంవర్ధక శాఖ ఏడీ చంద్రశేఖరరావు తదితర అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక యువత, మహిళా సంఘాలు పెద్ద సంఖ్యలో పాల్గొని ర్యాలీ, మానవహారం నిర్వహించారు. గంజాయి తలకిందా జీవితం వెలకట్టదనే నినాదాలతో మారుమూల ప్రాంతాల్లో చైతన్య స్ఫూర్తి నింపారు. అధికారులు మాట్లాడుతూ, గిరిజనులు గంజాయి సాగు నుంచి దూరంగా ఉండాలని, పర్యావరణానికి అనుకూలమైన వ్యవసాయ పద్ధతుల వైపు మళ్లాలని పిలుపునిచ్చారు. ప్రత్యామ్నాయ పంటలుగా మొక్కజొన్న, మిర్చి, ఆవ, హల్లు వంటి వాణిజ్య పంటలను సాగు చేయాలని సూచించారు. ఇందుకు అవసరమైన విత్తనాలు, సాంకేతిక సహకారం, మార్కెట్ సదుపాయాలను ప్రభుత్వం అందజేస్తుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మానవహారం మండల కేంద్రంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. గిరిజనుల భాగస్వామ్యంతో గంజాయి నిర్మూలనపై తీసుకుంటున్న ఈ చర్యలు పల్లె పరిధిలో భద్రతా పరిరక్షణకు పునాది వేసేలా ఉన్నాయని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ సిబ్బంది, సచివాలయం సిబ్బంది, మహిళా సంరక్షకురాలు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాల జీవన ఉపాధిపై సమీక్ష



**ప్రత్తిపాడు, ఏప్రిల్ 25 (జనస్వరం) :** స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.శ్రీనివాస రావు అధ్యక్షతన స్వయం సహాయక సంఘాల జీవన ఉపాధి ఉపాధిపై ఏపీఎం వెంకట్, సీసీలతో చర్చించారు. ప్రధానంగా స్వయం సహాయక సంఘాల జీవనోపాదుల పెంపుదలపై ప్రగతి సాధించాలని, అలాగే ప్రధానమంత్రి సూర్యగర్ పథకం ద్వారా ప్రతి డ్వాక్రా మహిళ ఇంటిపైన సోలార్ రూఫ్ టాప్ వేయించుకుని విద్యుత్తు ఉత్పత్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అలాగే శ్రీనిధి ఉన్నతి సీఐఎఫ్ అప్పులకు సంబంధించి ఏ విధమైన బకాయిలు లేకుండా సంఘాల సమావేశాల్లో అవగాహన కల్పించి వసూలు చేయాలని తర్వాత ప్రభుత్వ ఆసుపత్రిలో జరుగుచున్న సదరం రీ వెరిఫికేషన్ క్యాంపును సందర్శించి సంబంధిత డాక్టర్ ను వివరాలు అడిగి తెలుసుకొని కొన్ని సూచనలు చేశారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న జిల్లా సమైక్య జనరిక్ మందుల షాపును పరిశీలించారు. ప్రత్తిపాడు ధర్మవరంలో డ్వాక్రా మహిళలతో ఏర్పాటు చేసుకున్న అగరబత్తి యూనిట్, దేవి ఎంబ్రాయిడింగ్ యూనిట్‌ను సందర్శించి వ్యాపార అభివృద్ధి పెరిగేలా చర్యలు చేపట్టాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం వెంకట్, సీసీలు శ్రీనివాస్, నూక రత్నం అకౌంటెంట్ నాగేశ్వరరావు, వివోఏలు కళ్యాణి, భవాని, గంగా భవాని, వరలక్ష్మి, ప్రియాంక, సత్య పాల్గొన్నారు.

# కిర్లంపూడి బీజేపీ కార్యవర్గం ప్రమాణ స్వీకారం



**కిర్లంపూడి, ఏప్రిల్ 25 (జనస్వరం) :** మండలంలోని బీజేపీ అధ్యక్షుడు శరకణం రాజబాబు అధ్యక్షతన, జగ్గంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి దాట్ల.కృష్ణవర్మ బీజేపీ కార్యవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించారు. ప్రధాన కార్యదర్శులుగా ఐవివి సత్యనారాయణ మూర్తి, కంతా కాశీ విశ్వనాథ్, ఉపాధ్యక్షులుగా ఈసారపు శివబాబు, కె.శ్రీను, బి.కాశీ, పెదకాపు, కార్యదర్శులుగా మంగతాయారు, పి.నాగేశ్వరరావు, సత్యనారాయణ, వెంకటెష్, కోశాధికారిగా పి.లోవరాజు తదితరులు ప్రమాణ స్వీకారం చేసారు. ఈ సందర్భంగా కృష్ణవర్మ మాట్లాడుతూ మండలంలో బీజేపీ అభివృద్ధికి కార్యవర్గ సభ్యులందరూ కృషి చేయాలని, ఎన్డీఏ ప్రభుత్వ పథకాలను ప్రజల వద్దకు తీసకువెళ్ళాలని దిశానిర్దేశం చేసారు. ఈ సందర్భంగా పార్టీ కార్యవర్గం పెహల్గాన్‌లో ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ, మృతులకు నివాళులర్పించారు. భారత ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు తెలియచేస్తూ కార్యవర్గం ఏకగ్రీవ తీర్మానం చేశారు.

# ప్రకృతి వైపరీత్యాల ఎదుర్కొనేందుకు సంసిద్ధత ప్రణాళిక సిద్ధం చేయాలి

- వేసవిలో తాగునీటి ఎద్దడి జిల్లాలో ఎక్కడా తలెత్తకూడదు
- వడదెబ్బ బారిన పడకుండా తీసుకోవలసిన చర్యలపై ప్రజలకు అవగాహనా కలిగించాలి
- అధికారులకు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆదేశం



**ఏలూరు, ఏప్రిల్ 25 (జనస్వరం) :** రానున్న వర్షాకాలంలో సంభవించే ప్రకృతి వైపరీత్యాలు ఎదుర్కొనేలా సంబంధిత శాఖల అధికారులు కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో శుక్రవారం అన్ని శాఖల అధికారులతో రానున్న వర్షాకాలంలో వరదలు, ప్రకృతి వైపరీత్యాల సమయంలో తీసుకోవలసిన సంసిద్ధత చర్యలపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో వర్షాకాల సమయంలో తూఫాన్, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఎటువంటి ప్రాణ, ఆస్తి నష్టాలు సంభవించకుండా అధికారులు ముందస్తు ప్రణాళికలు రూపొందించాలన్నారు. గోదావరి తీర ప్రాంతంలో ముంపునకు గురయ్యే ప్రాంతాలను ముందుగానే గుర్తించి ఆ ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు అనువైన ప్రదేశాలను ముందుగానే గుర్తించాలన్నారు. ఆ ప్రదేశాలలో ప్రజలను ఉంచేందుకు తాత్కాలిక షెడ్లు, తాగునీరు, టాయిలెట్లు, వంటి సౌకర్యాలు ఉండేలా చూసుకోవాలన్నారు. వర్షాల కారణంగా కూలిపోయే శిథిలావస్థలో ఉన్న భవనాలు, బ్రిడ్జిలు, కల్వర్టులు, కాజ్ వేలను గుర్తించి, ముందుగానే మరమ్మత్తులు చేయించాలన్నారు. వర్షకాల సమయంలో వాటి కారణంగా ఎటువంటి ప్రమాదాలు వాటిల్లకుండా ముందుగానే తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలన్నారు. నదులు, కాల్వలు, చెరువులు గట్లను పరిశీలించి బలహీనం చోట్ల పటిష్టం చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. గత వరదల సమయంలో గండ్లు పడిన ప్రదేశాలను పరిశీలించి, అవసరమైన చోట పటిష్టం చేయాలన్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో కూలిపోయిన చెట్లను తొలగించేందుకు అవసరమైన పరికరాలను సిద్ధం చేసుకోవాలని ఆర్ అండ్ బి అధికారులను కలెక్టర్ ఆదేశించారు. తుఫాన్లు, వరదల సమయంలో విద్యుత్ స్థంబాల కారణంగా ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు ముందస్తుగానే సంసిద్ధత చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖాధికారులను కలెక్టర్ ఆదేశించారు.

**వేసవిలో జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకూడదు వడదెబ్బ బారిన పడకుండా ఉండేందుకు ప్రజలకు అవగాహన కలిగించాలి : కలెక్టర్**

వేసవిలో జిల్లాలో ఎక్కడ తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. కాల్వలు కట్టే లోగా జిల్లాలోని మంచినీటి చెరువులన్నింటిని నింపుకోవాలన్నారు. శివారు ప్రాంతాలకు సైతం నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మరమ్మత్తులకు గురైన బోర్లను వెంటనే మరమ్మత్తులు చేయించాలని, తాగునీటి సమస్య తీవ్రత ఎక్కువ ఉన్న ప్రాంతాలకు అవసరమైతే ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేయాలని ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. తాగునీరు కలుషితం కాకుండా రక్షిత తాగునీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని, తాగునీటి పైపులైన్లు, డ్రైనేజి పైప్ లైన్లు కలవకుండా చూడాలన్నారు. అన్ని గ్రామాలలో తాగునీటి నమూనాలు సేకరించి పరీక్షించాలని, కలుషిత నీరు సరఫరా జరిగే ప్రాంతాలలో అందుకు కారణాలు తెలుసుకుని వాటిని నివారించి ప్రజలకు రక్షిత నీరు సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ప్రస్తుత వేసవిలో ఎండలు అధికంగా ఉండే అవకాశం ఉన్నందున వడదెబ్బకు గురికాకుండా తీసుకోవలసిన చర్యలపై ప్రజలకు అవగాహన కలిగించాలని వైద్య శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి, డిఆర్ఓ వి.విశ్వేశ్వరరావు, జిల్లాపరిషత్ సీఈఓ కె.భీమేశ్వరరావు, డిఆర్‌డిఏ పీడీ కె.విజయరాజు, డిఎంహెచ్ఓ డా.మాలిని, డిసిహెచ్ఎస్ డా.పాల్ సతీష్, డిపిఓ కె.అనురాధ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ త్రినాథ్ బాబు, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ భాను ప్రతాప్, ఉప రవాణా కమీషనర్ కరీం, ప్రభృతులు పాల్గొన్నారు.

# నాగరాజు పేటలో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

**శంకుస్థాపన నిర్వహించిన పాముల రజిని**



**పాలకొల్లు, ఏప్రిల్ 25 (జనస్వరం) :** రూరల్ పంచాయతీ పరిధిలోని నాగరాజు పేట, బోళ్లవారి తోటలో రూ.10 లక్షల ప్రభుత్వ నిధులతో నిర్మించే సిమెంట్ రోడ్డు పనులను శుక్రవారం మండల ప్రధాన కార్యదర్శి పాముల రజనీ కుమార్ కొబ్బరికాయ కొట్టి పూజా కార్యక్రమాలు నిర్వహించి, పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా పాముల రజిని మాట్లాడుతూ రాష్ట్ర జల వనరుల శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు కృషి కారణంగా, నియోజకవర్గంలోని మారుమూల ప్రాంతాల అభివృద్ధి సైతం సులభంగా జరుగుతోందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి, అనునిత్యం అలుపెరగకుండా కృషి చేస్తున్న మంత్రి రామానాయుడుకు, రూరల్ పంచాయతీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. చిరకాల సమస్య పరిష్కారం అయ్యేలా కృషి చేసిన మంత్రి రామానాయుడుకు స్థానిక ప్రజలు రుణపడి ఉంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రూరల్ అధ్యక్షులు దొడ్డా ఏడుకొండలు (శ్రీనివాసు), అంబటి శేషగిరి, దిండి లక్మణ్ యాదవ్, శీలంశెట్టి సుబ్బారావు, పాల్గొన్నారు.

# సాక్షి కార్యాలయంపై దాడిని ఖండిస్తూ తహసిల్దార్‌కు వినతి



**పాలకొల్లు, ఏప్రిల్ 25 (జనస్వరం) :** ఏలూరు సాక్షి దినపత్రిక కార్యాలయంపై ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్, తన అనుచరులతో కలిసి, ఇటీవల జరిపిన దాడిని ఖండిస్తూ, పత్రికా స్వేచ్ఛను కాపాడాలని కోరుతూ శుక్రవారం స్థానిక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో తహసిల్దార్ యడ్ల దుర్గా కిషోర్‌కు వినతి పత్రం సమర్పించారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. పాలకొల్లు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు విన్నకోట వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి ఎంఎన్‌వీ సాంబశివరావు, ముత్యాల శ్రీనివాస్, పీటీ వెంకటేశ్వరరావు, మద్దా విజయ లాజరస్, కాపిశెట్టి గోపాలరావు, బండి శ్రీను, బుడ్డిగ గోపి, మండెల అప్పలరాజు, తాళ్ల రాఘవ, కర్రా నాయుడు, జక్కం శెట్టి శ్రీను, టీ.రాజగోపాల్, గుడాల బాలాజీ, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల సేవలు అభినందనీయం

**మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించిన ఆర్డీఓ దాసిరాజు**



**పాలకొల్లు, ఏప్రిల్ 25 (జనస్వరం) :** స్థానిక బిఆర్ఎంవి మున్సిపల్ హై స్కూల్ 1981 - 10వ తరగతి బ్యాచ్ ఫ్రెండ్స్ క్లబ్ ఆధ్వర్యంలో హై స్కూల్ సమీపంలో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని శుక్రవారం నరసాపురం సబ్ డివిజనల్ రెవెన్యూ అధికారి దాసిరాజు ఘనంగా ప్రారంభించారు. ముందుగా ఆర్డీఓ రాజుకు శాలువా పుష్పగుచ్ఛాలతో సంఘ ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాజు మాట్లాడుతూ 25 ఏళ్లుగా 81 బ్యాచ్ పూర్వ విద్యార్థులు చేస్తున్న పలు సేవా కార్యక్రమాలను కొనియాడారు. ముఖ్యంగా పాఠశాల విద్యార్థులకు ఉచితంగా బస్సు పాసులు ఏర్పాటు చేయడం, స్వాతంత్ర దినోత్సవ, గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని విద్యార్థులకు విద్యా సామాగ్రి అందించడం అభినందనీయమన్నారు. కోవిటి సమయంలో పేదవారికి కిరాణా సామాగ్రి కాయగూరలు బియ్యం తదితర వంట సామగ్రిని అందజేసి సమాజంలో చేస్తున్న సేవ సంస్థలకు దీటుగా ఫ్రెండ్స్ క్లబ్ నిర్వహించడం అభినందనీయమని, ఇదే విధంగా మరిన్ని సేవలు భవిష్యత్తులో అందించాలని సంఘ ప్రతినిధులకు ఆర్డీఓ దాసిరాజు సూచిస్తూ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు వట్టం గణేష్, కార్యదర్శి కెవి సాంబశివరావు, కోశాధికారి గిరిజాల శ్రీనివాస్, సంఘ ప్రతినిధులు ఆర్‌విఎస్ఎన్ రాజు, గంటా శ్రీనివాస్, పిల్లా శ్రీనివాస్, వాకలపూడి బాబ్జి, ఎంఎన్‌వి సాంబశివరావు, చేరుగొండి వెంకటేశ్వరరావు, డీసీ హెచ్ఎస్ నాగలింగేశ్వరరావు, పెద్ది సత్యనారాయణ, దుక్కా సత్యనారాయణ, ఆకుల సత్యనారాయణ, కొరగింజల హనుమంతు, ముత్యాల లక్ష్మీనరసింహారావు, చంద్రశేఖర్, కేదారేశ్వరుడు, సోమరాజు తదితరులు పాల్గొన్నారు

# మలేరియా దినోత్సవంపై ర్యాలీ



**పులివెందుల ఏప్రిల్ 25 (జనస్వరం) :** ప్రపంచ మలేరియా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం నియోజకవర్గ లింగాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవగాహనా ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ సుభాషిణి అధ్యక్షత వహించారు. సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య హాజరై, మలేరియా వ్యాధి నివారణపై ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుభాషిణి మాట్లాడుతూ దోమ కాటుకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు. దోమకాటు ఆరోగ్యనికి చేటన్నారు. మంచి నీటిలోనే దోమ గుడ్లలు పెడుతాయన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే పాటించాలన్నారు. ఇంటింటికీ వెళ్లి మలేరియా లక్షణాలు, రోగ నిర్ధారణ, నివారణ చర్యల గురించి అవగాహన కల్పించామన్నారు. మలేరియా నివారణ ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు. ప్రతి ఇంట్లో శుభ్రత, నీటి నిల్వలపై జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఏ చిన్న లక్షణం కనిపించినా వెంటనే పరీక్షలు చేయించుకొని చికిత్స పొందాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమములో సిహెచ్ఓ శివరాం పిహెచ్ఎన్ కుసుమ కుమారి, సూపర్ వైజర్ హాషియా బేగం, ల్యాబ్ టెక్నీషియన్ సురేష్ ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉగ్రవాదులను శిక్షించాల్సిందే

**జనసేన పార్టీ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ**




**నంద్యాల ఏప్రిల్ 25 (జనస్వరం) :** నంద్యాల జనసేన పార్టీ ఆధ్వర్యంలో కాశ్మీర్లోని పహల్గంలో ఉగ్రవాది దాడిలో హతమైన పర్యాటకులకు ప్రగాఢ సానుభూతిగా మానవహారం నిర్వహించారు. నంద్యాల జనసేన పార్టీ ఆధ్వర్యంలో స్థానిక పట్టణంలోని గాంధీ చౌక్‌లో జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేనుశారం మూడవరోజు కాశ్మీర్లోని పహల్గంలో ఉగ్రవాద దాడిలో హత్యకు గురైన పర్యాటకులకు ప్రగాఢ సానుభూతిగా ఆధ్వర్యంలో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా పిడతల సుధాకర్, సుధా మోహన్ రెడ్డి, రాష్ట్ర రామ్ చరణ్ యువత అధ్యక్షులు పబ్బతి రవి మాట్లాడుతూ కాశ్మీర్లోని పహల్గంలో జరిగిన ఉగ్రవాద దాడిలో మరణించిన పర్యాటకుల ఆత్మ శాంతికి జనసేన అధినేత మూడు రోజులు సంతాప దినాలుగా ప్రకటించాడని, మొదటిరోజు జనసేన పార్టీ జెండా అవనతం చేసి, శాంతి ర్యాలీలో పాల్గొన్నామని, రెండవ రోజు మౌన దీక్ష చేశామని, మూడవ రోజైన శుక్రవారం పట్టణంలోని గాంధీ చౌక్ లో జనసేన నాయకుల, కార్యకర్తల సమక్షంలో మానవహారం ఏర్పాటు చేశామని తెలిపారు. ఉగ్రవాదుల చర్య పిరికి పందల చర్య అంటూ విరుచుకు పడ్డారు. ఈ కార్యక్రమంలో వీర మహిళా సంఘ జయంతి, జనసేన నాయకులు రెడ్ రోజు కృష్ణ, శ్రావణ్, సురేష్, సాయి, ఠాగూర్, శంకర్, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# పహల్గామ్ ఉగ్రవాద దాడి హేయమైన చర్య

**ఉగ్ర మూకలను శిక్షించాల్సిందే : ఏపీటీఎఫ్**



**నంద్యాల ఏప్రిల్ 25 (జనస్వరం) :** నంద్యాల జిల్లా ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఎం. రామచంద్రారెడ్డి ప్రధాన కార్యదర్శి కెవి. శివయ్యల అధ్యక్షతన శుక్రవారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జమ్ము కాశ్మీర్‌లోని పహల్గాం గ్రామంలో విహారయాత్రకులపై జరిగిన ఉగ్రవాద దాడి హేయమైన చర్యగా పరిగణిస్తూన్నామన్నారు. ఈ దాడి అమాయక, సామాన్య ప్రజల జీవితాలపై అమానవీయ దాడి మాత్రమే కాదని క్రూరమైన హత్య, విహార యాత్రికులను హింసించడం, నాగరికత విలువలపై ప్రత్యక్ష దాడిగా, ఇది మన దేశ ఐక్యత, సమగ్రతను దెబ్బ చేసే విధంగా ఉందని దీనిని, అత్యంత బలమైన పదజాలంతో ఏపీటీఎఫ్ ఖండిస్తుందని తెలిపారు. భారత దేశ ప్రజలమైన మనం శాంతి సంయమనం, ఐక్యతను, భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. అమాయక ప్రజలపై అమానవీయ దాడిని దేశ ప్రజలు ఐక్యతతో ఉండి తిప్పి కొట్టాలని ఉగ్రదాడి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని కోరారు. దేశ ప్రజలుగా పౌరులుగా మనమంతా ఐక్యంగా కలిసి దేశ సమగ్రతను ఔనత్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సబ్ కమిటీ సభ్యులు వీరేశ్వర్ రెడ్డి, జాకీర్ హుస్సేన్, రమేష్, మధు, పుల్లయ్య, ఇద్రుస్ భాష, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో సహా పీకేయాలి

- అమాయకులను అమానుషంగా చంపిన తీరు అత్యంత దుర్మార్గం
- బాధిత కుటుంబాలకు ప్రతీ భారతీయుడు అండగా ఉంటాడు
- తీవ్రవాద నిర్మూలనలో ప్రధాని మోదీ ఏ నిర్ణయం తీసుకున్న భారతీయులంతా ఆయన వెన్నంటే ఉంటారు
- ఉగ్రవాదుల దాడులను నిరసిస్తూ జనసేన ఆధ్వర్యంలో హిమనీ సెంటర్లో భారీ మానవహారం
- ఉగ్రవాదుల దిష్టి బొమ్మను దగ్ధం చేసిన జనసేన శ్రేణులు



**గుంటూరు, ఏప్రిల్ 25 (జనస్వరం) :** పహల్గాం ఉగ్రదాడిలో పాల్గొని మరణహోమాన్ని సృష్టించిన ఏ ఒక్క ఉగ్రవాదిని వదిలి పెట్టొద్దని, ఉగ్రవాదాన్ని కూకటివేళ్లతో సహా నిర్మూలించే దిశగా కేంద్ర ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. దేశంలో ఉగ్రవాదాన్ని నిర్మూలించేందుకు ప్రధాని మోదీ ఎలాంటి నిర్ణయం తీసుకున్నా భారతీయులంతా అయన వెంటే ఉంటారన్నారు. ఉగ్రదాడిని నిరసిస్తూ గుంటూరు తూర్పు నియోజకవర్గం నేత ఆనంద్ సాగర్ ఆధ్వర్యంలో హిమనీ సెంటర్లో భారీ మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాకిస్తాన్ డౌన్ డౌన్ భారత్ మాతాకి జై అంటూ పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఆళ్ళ హరి మాట్లాడుతూ పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపుమేరకు మూడు రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపట్టామన్నారు. నగర ఉపాధ్యక్షుడు చింతా రాజు మాట్లాడుతూ మానవత్వంలేని మానవమృగాలు ఒక్కసారిగా విరుచుకు పడి అమాయక ప్రజలను అత్యంత పాశవికంగా చంపడం ప్రతీ భారతీయుడి గుండెని గాయపరిచిందని ఆవేదన వ్యక్తం చేశారు. బాధిత కుటుంబ సభ్యుల రోదనలు, వేదనలు వింటుంటే హృదయం ఛిద్రమౌతుందన్నారు. తూర్పు నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ చామర్తి ఆనంద్ సాగర్ మాట్లాడుతూ ఉగ్రవాదుల చర్యలకు కేంద్ర ప్రభుత్వం కచ్చితంగా ప్రతిచర్య తీసుకుంటుందనన్నారు. తమ నేత పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపుమేరకు బాధిత కుటుంబ సభ్యులకు పార్టీ శ్రేణులు అండగా ఉంటాయన్నారు. రాజకీయాలకు, కుల మతాలకు అతీతంగా భారతీయులుగా ప్రతీ ఒక్కరూ ఒక్కటిగా ముందుకు సాగుదామని అయన అన్నారు. తొలుత కొవ్వొత్తుల ప్రదర్శన చేశారు. అనంతరం భారీ మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో నగర కమిటీ సభ్యులు, కార్పొరేటర్లు, వీరమహిళలు, డివిజన్ అధ్యక్షులు, జనసైనికులు పాల్గొన్నారు.

## నేడు నంద్యాలలో జాబ్ మేళా



**నంద్యాల, ఏప్రిల్ 25 (జనస్వరం) :** నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు శనివారం పట్టణంలోని ఎస్బిఐ కాలనీలో ఉన్న శ్రీ రామకృష్ణ పీజీ కళాశాలలో నిరుద్యోగులకు జాబ్ మేళా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కేబీవి సుబ్బయ్య తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ శ్రీ రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ జి.రామకృష్ణారెడ్డి అధ్యక్షతన ఈ నిరుద్యోగ జాబ్ మేళాలో దాదాపు 8 బహుళ జాతి కంపెనీలు పాల్గొంటున్నాయన్నారు. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, టాటా ట్రెండ్, రిసాల్యూట్ ప్రైవేట్ లిమిటెడ్, ప్రాంప్ట్ పర్సనల్, జస్ట్ డైల్, పెటమ్, ఇన్సూరెన్స కంపెనీల ఆధ్వర్యంలో ఉద్యోగాల మేళ నిర్వహిస్తున్నారన్నారు. ఇందుకోసం విద్యార్థులు టెన్త్ క్లాస్, ఇంటర్మీడియట్, డిగ్రీ, బీటెక్, ఎంటెక్, ఫార్మా, నర్సింగ్‌లలో 2018నుండి 2024 వరకు విద్యార్హత పొందిన వారు ఈ ఉద్యోగం మేళాకు అర్హులు. ఈ ఉద్యోగం మేళాలో ఎంపికైన నిరుద్యోగ విద్యార్థులకు సంవత్సరానికి 2 లక్షల నుండి నాలుగు లక్షల వరకు జీతం ఉంటుందన్నారు. జిల్లాలోని నిరుద్యోగులందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని వారు కోరారు. విద్యా సంస్థల సీనియర్ ప్లేస్మెంట్ అధికారులు డాక్టర్ యువిఎస్ కుమార్, ఇంతియాజ్ అహ్మద్‌లు మాట్లాడుతూ ఈ ప్లేస్మెంట్లో పాల్గొన బోయే విద్యార్థులు వారి ఆధార్ కార్డు, విద్యార్హత సంబంధించిన సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలు రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు వారి బయోడేటా సంబంధించిన రెండు జిరాక్స్ సెట్లు తీసుకొని వచ్చి అవ కాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ ఉద్యోగమేలలో అర్హత పొందిన విద్యార్థులు హైద రాబాద్, బెంగళూరు కేంద్రంగా పనిచేస్తున్న పైన తెలిపిన కంపెనీలో అసిస్టెంట్ మేనేజర్, సేల్స్ అసోసియేట్, బ్యాంకింగ్ రంగాల్లో ఉద్యోగ అవకాశాలు పొందే అవకాశం ఉంటుందని, ఇందులో ఎంపికైన విద్యార్థులు వెంటనే ఉద్యోగాల్లో జాయిన్ అయ్యే అవకాశం ఉంటుందని, అందుకోసం వారి విద్యార్హతలు అనుభవాలను పట్టి రెండు లక్షల నుండి నాలుగు లక్షల వరకు జీతం లభిస్తుం దని, ఇందుకోసం వారి విద్యార్హత తెలిపే సర్టిఫికెట్లు తీసుకుని ఉదయం 9 గంటలకు ఎస్బిఐ కాలనీ లో గల శ్రీ రామకృష్ణ డిగ్రీ కళాశాలలో హాజరై ఈ సువర్ణ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించు కోవాలని తెలిపారు.

## ఉగ్రమూకల దాడిని ఖండించిన సర్వ మత సంఘాలు



**శంఖవరం, ఏప్రిల్ 25 (జనస్వరం) :** జమ్మూ కాశ్మీర్ రాష్ట్రంలోని బైసరన్ ప్రాంతంలో పర్యాటకుల పై ఉగ్రమూకలు చేసిన దాడిని సర్వ మత సంఘాల సభ్యులు తీవ్రంగా ఖండించారు. మండల కేంద్రం శంఖవరంలో విశ్వ హిందూ పరిషత్, ముస్లిం, క్రైస్తవ సంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం భారీ ర్యాలీ చేసి ఉగ్రమూకలను, వారికి ఆశ్రయం కల్పించేవారిని, వారికి వత్తాసు పలికేవారిని కఠినంగా శిక్షించాలని నినాదాలు చేస్తూ, తహశీల్దార్ కార్యాలయానికి చేరుకున్నారు. ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ, ఈ ఘటనకు కారకులైన ఉగ్రమూకలను కఠినంగా శిక్షించాలని, మృతుల కుటుంబాలను ఆదుకోవాలని కోరుతూ తహశీల్దార్ అడ్డాల తాతారావుకు జనసేన నేత, జిల్లా టెలికం అడ్వైజరీ కమిటీ సభ్యుడు మేకల కృష్ణ నేతృత్వంలో వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా మేకల కృష్ణ మాట్లాడుతూ పాకిస్థాన్ ఒకప్పుడు అఖండ భారతావనిలో ఒక భాగమని, నేడు దాయాది దేశంగా ఉన్నప్పటికీ స్నేహ బంధానికి బదులు ప్రధాన శత్రువుగా మారి, అరాచకాలు చేస్తుందన్నారు. ఉగ్రవాదులు మతం పేరు అడిగి కాల్చి చంపడం చాలా హేయమైన చర్య అన్నారు. ముస్లిం సంఘం సభ్యుడు సయ్యద్ హుస్సేన్ మాట్లాడుతూ ప్రశాంత భారతదేశంలో అల్లర్లు, మత విద్వేషాలు సృష్టించేందుకు, హింస ప్రేరేపిత చర్యలకు పాల్పడిన ఉగ్రమూకలను కఠినంగా శిక్షించాలన్నారు. క్రైస్తవ సంఘం సభ్యుడు పోలుమాటి శాంతి భరత్ మాట్లాడుతూ భారతదేశమంటే లౌకిక దేశమని, ఏ దేశంలోనూ లేని విధంగా అందరికీ సమాన హక్కులు కల్పించి, స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు అందిస్తున్న దేశం ఒక్క భారత దేశమేనన్నారు. అటువంటి భారతదేశంలో హింసకు పాల్పడిన పాకిస్తాన్ ఉగ్రమూకలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో శంఖవరం విశ్వ హిందూ పరిషత్ అధ్యక్షుడు జట్లా లక్ష్మణరావు, బీజేపీ నేత పడాల జోగిరాజు, రేలంగి కొండలరావు, పేకేటి గంగ, సింగులూరి సత్యనారాయణ, అడపా వెంకటేష్, పేకేటి నారాయణరావు, కర్రి అమ్మాజీ, వెలుగుల నూకమ్మ, పలువురు హిందూ మహిళా సంఘాల సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదుల ఉన్మాద మారణ కాండను ఖండించాలి

**నంద్యాల, ఏప్రిల్ 25 (జనస్వరం) :** జమ్మూ కాశ్మీర్ పేహల్గాంలో ఉన్మాద ఉగ్రవాదులు సాధారణ యాత్రికులపై చేసిన మారణకాండను నంద్యాల ఐఎంఏ తీవ్రంగా ఖండిస్తోందని రాష్ట్రం మాజీ అధ్యక్షులు డాక్టర్ గుర్రాల రవికృష్ణ, జిల్లా అధ్యక్షులు డాక్టర్ మధుసూదన్ రావు, వైద్యులు విజయ భాస్కర్ రెడ్డి సహదేవుడు అనిల్ కుమార్ మధుసూదన్ రెడ్డి అనిల్ కుమార్ వసుధా రాణి వినోద్ హరితలు పేర్కొన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ ఉన్మాద చర్యకు పాల్పడిన వారిని కఠినాతి కఠినంగా మరొకరు ఇటువంటి చర్యలకు పాల్పడాలంటే భయపడే స్థాయిలో శిక్షించాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడే ఉగ్రవాదులను ఉక్కు పాదంతో అణిచివేసి ఉగ్రవాదాన్ని పూర్తి స్థాయిలో అంతం చేయాలని కోరారు. హిందూ, ముస్లిం ప్రజల మధ్య ప్రతీకార భావాలను రేకెత్తించడం, దేశంలో అల్లర్లకు దారి తీసేలా చేయడం, తద్వారా భారత దేశంలో అనిశ్చిత స్థితి, అల్లకల్లోలం, మత విద్వేషాలు సృష్టించి అంతర్జాతీయంగా దేశాన్ని బలహీన పడేలా చేయాలని హేయమైన ఉన్మాద చర్యలకు ఉగ్రవాదులు పాల్పడ్డరన్నారు. ఉగ్రవాదుల దుష్ట పన్నాగాలు ఫలించ కుండా అన్ని మతాల ప్రజలు సంయమనంతో దేశ సమగ్రతను కాపాడడంలో భాగం కావాలి.. మతసామరస్యం, జాతీయ సమైక్యత మనందరి ఆదర్శ నినాదం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలు వైద్యులు పాల్గొన్నారు.

## నెల్లూరులో రైల్వే అండర్ బ్రిడ్జిల నిర్మాణం చాలా అవసరం

**అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి**



**నెల్లూరు, ఏప్రిల్ 25 (జనస్వరం) :** నగర కార్పొరేషన్ కార్యాలయంలో కొండాయపాలెం గేట్, బీవీ నగర్ రైల్వే బ్రిడ్జిలపై నగర కమిషనర్ నందన్, ఆర్డీఓ, విద్యుత్ శాఖ, పబ్లిక్ హెల్త్ శాఖ, కార్పొరేషన్, రైల్వే శాఖ అధికారులతో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ కొండాయపాలెం గేట్ ప్రాంతంలో, బి.వి.నగర్ రైల్వే గేట్ వద్ద రైల్వే అండర్ బ్రిడ్జిలు లేనందున ప్రజలు అనేక సంవత్సరాలుగా నానా ఇబ్బందులు పడే వారిని, ఎట్టకేలకు కొండాయపాలెం గేట్, బి.వి.నగర్ రైల్వే గేట్‌ల వద్ద కేంద్ర రైల్వే శాఖ రైల్వే అండర్ బ్రిడ్జిలను మంజూరు చేసిందని, ఇది నెల్లూరు నగర ప్రజలకు వరమన్నారు. అధికారులందరినీ సమన్వయం చేసుకునే బాధ్యత నేనే తీసుకుని పని సకాలంలో పూర్తయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు. మే 10వ తేదీ లోపల వివిధ శాఖ అధికారుల సహకారాన్ని రైల్వే శాఖ అధికారులకు అందిస్తామని తెలిపారు. పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో, సీఎం చంద్రబాబు ప్రోత్సాహంతో జూన్ నెలాఖరు లోపు టెండర్లు పిలుస్తారని తెలిపారు. కొండాయపాలెం గేట్, బి.వి.నగర్ రైల్వే గేట్ల వద్ద రైల్వే అండర్ బ్రిడ్జిలు నగరానికి ఎంతో మేలు చేస్తాయన్నారు.

## బీజేపీలోకి భారీగా చేరికలు

**వెంకటేశ్వరపురం 54వ డివిజన్ నుండి షేక్ పీర్ సాహెబ్ ఆధ్వర్యంలో 30 మందికి చేరిక**



**నెల్లూరు, ఏప్రిల్ 25 (జనస్వరం) :** నగరంలోని వెంకటేశ్వరపురం 54వ డివిజన్ నుంచి ప్రముఖ నాయకుడు షేక్ పీర్ సాహెబ్ ఆధ్వర్యంలో శుక్రవారం పెద్ద ఎత్తున బీజేపీలో చేరారు. ఆయన నాయకత్వంలో సుమారు 30 మంది యువకులు, మహిళలు బీజేపీలో సభ్యత్వం పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా అధ్యక్షులు వంశీధర్ రెడ్డి హాజరై కొత్తగా పార్టీలో చేరిన వారిని అభినందించారు. ఈ సందర్భంగా వంశీధర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి తగిన ప్రాధాన్యత ఉంటుందని, నా నుంచి పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా షేక్ పీర్ సాహెబ్ మాట్లాడుతూ, "ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు నన్ను ప్రభావితం చేశాయని, దేశాభివృద్ధి దిశగా జరుగుతున్న బీజేపీ ప్రయాణంలో భాగస్వాములమవ్వడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు డి.వెంకటేష్, శివకుమార్, రంగపట్నం శ్రీనివాసులు, పో. కురు మాధవ్, అశోక్ కుమార్, చచ్చాల ప్రసాద్, జీ. నరసింహులు నాయుడు, దాసరి శరవణ తదితర మండల, జిల్లా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి గెడ్డం బుజ్జి ఆధ్వర్యంలో**

## జనసైనికులు మానవహారం, ర్యాలీ




**పాయకరావుపేట, ఏప్రిల్ 25 (జనస్వరం) :** పర్యాటకులపై ఉగ్రవాదుల దాడులకు నిరసనగా జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మూడు రోజులు సంతాప దినాలుగా ప్రకటించి నిరసన కార్యక్రమాలు చేయాలని ఇచ్చిన పిలుపుమేరకు చివరి రోజైనా మూడవరోజు జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ గెడ్డం బుజ్జి ఆధ్వర్యంలో జనసైనికులు శుక్రవారం ఉదయం మానవహారం, ర్యాలీ నిర్వహించారు. స్థానిక జనసేన కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి మెయిన్ రోడ్డు మీదుగా మంగవరం రోడ్డు జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ మానవహారం చేశారు. అనంతరం అక్కడి నుంచి మెయిన్ రోడ్డు మీదిగా గౌతమ్ జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించి అక్కడ నుంచి భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేస్తూ మరో మారు మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా గెడ్డం బుజ్జి మాట్లాడుతూ జనసేన పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపుమేరకు పాయకరావుపేట నియోజకవర్గంలో మూడు రోజులపాటు నిరసన కార్యక్రమాలు నిర్వహించామని, మూడో రోజు శుక్రవారం మానవహారం చేపట్టి నిరసన కార్యక్రమం చేపట్టామన్నారు. మనల్ని హతమార్చిన ఉగ్రవాదులను ఎవరిని విడిచి పెట్టకుండా హత మార్చాలని ప్రధాని మోడీని కోరారు. ఈ కార్యక్రమంలో గెడ్డం చైతన్య, గెడ్డం కన్నబాబు, ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన సంయుక్త కార్యదర్శి పల్లి దుర్గారావు, జిల్లా నాయకులు పక్కుర్తి కృష్ణ 4 మండల అధ్యక్షులు యగదాసు నానాజీ, వెలగా సుధాకర్, పప్పల శివ, సింగంపల్లి శ్రీను ఎంపీటీసీ చిట్టిబాబు, జగ్గన్నదొర, కర్రి బాబురావు, తుమ్మల గణేష్, గీసాల పద్మ, నాగమల్లి, తుమ్మల శ్యామ్, కట్టా నరసయ్య, సూర్య, తదితరులు పాల్గొన్నారు.

## పెంటపాడు - రింతాడ జాతీయ రహదారిపై ద్విచక్ర వాహనాల ఢీ

**వాహనదారుడికి తీవ్ర గాయాలు**





**చింతపల్లి, ఏప్రిల్ 25 (జనస్వరం) :** పెంటపాడు – రింతాడ గ్రామాల మధ్య జాతీయ రహదారిపై శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. చింతపల్లి నుంచి స్వగ్రామం గుర్రాలగొంది వైపు వెళ్తున్న పాంగి సోమరాజు గూడెం కొత్త వీధి మండలం, గుర్రాలగొంది గ్రామం ప్రయాణిస్తుండగా, ఎదురుగా వస్తున్న మరో ద్విచక్ర వాహనం వేగంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో సోమరాజు తీవ్రంగా గాయపడ్డారు. ఘటనను గమనించిన ప్రయాణికులు వెంటనే స్పందించి క్షతగాత్రుడిని చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్య సేవల కోసం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## కలెక్టర్ ఆధ్వర్యంలో ఈవీఎం గోడౌన్ తనిఖీ



**ఏలూరు, ఏప్రిల్ 25 (జనస్వరం) :** ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల గోడౌన్‌ను జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తనిఖీ చేశారు. శుక్రవారం కలెక్టరేట్ ప్రాంగణంలో ఉన్న ఈవిఎం యంత్రాలు, వివిప్యాట్‌లు భద్రపరిచిన గోడౌన్‌ను తనిఖీ చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈవీఎం గోడౌన్ తనిఖిలో భాగంగా ఈవీఎం గోడౌన్‌కు వేసిన భద్రతా సీళ్లు, సీసీ కెమెరాలు పనితీరు, అగ్నిమాపక దళ పరికరాలు, మొదలైనవి పరిశీలించారు. అనంతరం సెక్యూరిటీ లాగ్ బుక్‌ను పరిశీలించి అం దులో సంతకం చేశారు. ఈవిఎం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలన్నారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది ఉన్నారు.

## 13వ రోజు శ్రీరామరక్ష రథయాత్ర

**రాజు కోడూరులో ప్రారంభమై పంచదార్లలో ముగిసింది**





**యలమంచిలి/రాంబిల్లి, ఏప్రిల్ 25 (జనస్వరం) :** అయోధ్య రామరక్ష రథయాత్ర 13వ రోజు రాజ కోడూరులో ప్రారంభమై హరిపురం, భోగాపురం, దారపాలెం, అప్పారాయుడు పాలెం నుండి పంచదార్ల చేరుకుని దర్శనం అనంతరం రామాలయం వద్ద హారతితో శుక్రవారం రథయాత్ర ముగిసింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పిల్లా రమాకుమారి, కలిదిండి శివాజీ బహదూర్, దాట్ల వర్మ, బోరవెల్లి ప్రమోద్ కుమార్, ద్వారపరెడ్డి పరమేశ్వరరావు, వర్మ రాజు, రఘురాజు, వసంతవాడ దినబాబు, దూలి రంగనాయకులు, దూలి నాగరాజు, దూలి అప్పారావు, పప్పు ఈశ్వరరావు, అప్పారావు, అమ్మోరియా, గ్రామాల సర్పంచులు, పాలసొసైటీల అధ్యక్షులు, పెద్దలు కోలాటం బృందాలు, స్వామి గరిడీలు, చెట్టు భజనలు, హరి భజనలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పహాల్గాం బాధితులకు సంతాపం

**సర్వేపల్లిలో జనసేన ఆధ్వర్యంలో మానవహారం**




**సర్వేపల్లి, ఏప్రిల్ 25 (జనస్వరం) :** జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గాంలో ఉన్మాదపు ఉగ్రవాదుల దాడిలో ప్రాణాలు కోల్పోయిన భారతీయ పౌరుల స్మరణార్థంగా సంతాప దినాలలో భాగంగా మూడో రోజు నియోజకవర్గంలో మానవహారం నిర్వహించారు. జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని జనసేన నియోజకవర్గ సమన్వయకర్త బొబేపల్లి సురేష్ నాయుడు ఆధ్వర్యంలో చేపట్టారు. ఉగ్రవాదాన్ని ఖండిస్తూ, దేశభద్రతను ధృడంగా నిలబెట్టాలన్న సంకల్పంతో పాల్గొన్న ప్రజలంతా "భారత్ మాతాకీ జై" నినాదాలతో కదం తొక్కారు. ఉగ్రవాదంపై ఉక్కుపాదం మోపాలని ప్రజలంతా ముక్తకంఠంతో కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ గుమ్మినేని వాణి భవాని నాయుడు, సందూరి శ్రీహరి, నరుకూరు జనసేన నాయకులు నాశన గణేష్ గౌడ్, తిరకాల రాజశేఖర్, నాసిన మోహన్, పుట్ట రాకేష్, జాన వాసు, టీడీపీ నాయకులు ఎంపీటీసీ కొనతం రఘుబాబు, నరకూరు ఇంచార్జ్ ఆర్కేటి వెంకటేశ్వర్లు, బీజేపీ సీనియర్ నేతలు అన్నం శ్రీనివాసులు, తుళ్లూరు జనార్ధన్, సమంత రెడ్డి, నాసిన దిలీప్ తదితరులు పాల్గొన్నారు. పాకిస్థాన్ ప్రోత్సాహంతో కొనసాగుతున్న ఉగ్రవాద చర్యలకు తగిన శిక్ష నిశ్చయమని, భారత సైన్యం ప్రతీకార చర్యలతో చుక్కలు చూపుతుందని పలువురు నాయకులు హితవు పలికారు.